ప్రకాశం కర్నులు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, శ్రేయోభిలాషులకు
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 106 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట సోమవారం 22 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :106 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA MON 22 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఎంపీఎల్-4 పోటీలు... ప్రారంభించిన నారా బ్రహ్మణి



- నాలుగో సీజన్ లోకి అడుగుపెట్టిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు
- ప్రారంభోత్సవానికి విచ్చేసిన నారా బ్రహ్మణి
- కాసేపు బ్యాటింగ్ చేసిన లోకేశ్ అర్ధాంగి

పెన్ పవర్ డెస్క్:గత మూడు సీజన్లులగా క్రికెట్ ప్రేమికులను అలరించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 నేడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరిలోని నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బ్రహ్మణి... అనంతరం మైదానంలోకి దిగి టోర్నీ ప్రారంభించారు. బ్యాట్ చేతపట్టి షాట్లు కొట్టారు. ఓపెనింగ్ మ్యాచ్ ను కొద్దిసేపు వీక్షించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ బాబు, టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కూడా హాజరయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను బ్రహ్మణి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

వివరాలు 2లో..

## వారి సహకారంతోనే 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్

# కార్యక్రమాలు చేపడుతున్నాం

- అల్లూరి జిల్లా రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరం
- ప్రారంభించిన నారా భువనేశ్వరి
- ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందిస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాంప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. "అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు" అని భువనేశ్వరి అన్నారు. ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతంట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. "మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం" అని భువనేశ్వరి తెలిపారు. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు.

వివరాలు 2లో..



## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచుని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన

పెన్ పవర్ డెస్క్:సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్ శివారులోని

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

- కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదుల సత్రం నిర్మాణం
- పవన్ సిఫారసుతో నిధులు కేటాయించిన టీటీడీ
- దీని వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్న బండి సంజయ్

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం

వివరాలు 2లో..

## అన్న జగన్ కు బర్త్ డే విషెస్ తెలిపిన షర్మిల

- జగన్ పుట్టినరోజు
- రాజకీయాలకు అతీతంగా శుభాకాంక్షల వెల్లువ
- సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సోదరి షర్మిల



వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఆయన సోదరి షర్మిల జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అంటూ ఆమె తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.జగన్ (డిసెంబరు 21) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా అగ్రనేతలు ఆయనకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, విజయసాయిరెడ్డి

వివరాలు 2లో..

## అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

- శాటిలైట్ ప్రొపల్షన్ ట్యాంకు నుంచి గ్యాస్ లీక్
- ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి పడిపోయిన శాటిలైట్
- మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించే అవకాశం



ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ ప్రాజెక్టు శాటిలైట్లలో ఒకటి అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తోంది. ఆ శాటిలైట్ లోని ప్రొపల్షన్ ట్యాంకులో ఉన్న గ్యాస్ తీవ్ర వేగంతో బయటికొచ్చేసిందని, దాంతో ఆ శాటిలైట్ ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి వచ్చేసిందని స్పేస్ ఎక్స్ సంస్థ వెల్లడించింది.

వివరాలు 2లో..



## ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో

# ముడివేయడం పెద్ద పొరపాటు

- కోల్ కతాలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు
- హాజరైన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- ఆర్ఎస్ఎస్ పట్ల చాలామందిలో అపోహలు ఉన్నాయని వెల్లడి
- సంఘ్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని ఉద్ఘాటన
- హిందూ సమాజ శ్రేయస్సే సంఘ్ లక్ష్యమని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా కోల్ కతాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ గురించి చాలామందిలో అపోహలు ఉన్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద తప్పు అని స్పష్టం చేశారు. బీజేపీలో అనేకమంది నాయకులు ఆర్ఎస్ఎస్ నుంచి వెళ్లినవాళ్లే అని, అంతమాత్రాన ఆర్ఎస్ఎస్ ను

వివరాలు 2లో..

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

- ఆరోగ్యంగా, దీర్ఘాయువుతో ఉండాలంటూ సీఎం ట్వీట్
- గవర్నర్, మంత్రి లోకేశ్ కూడా ట్విట్టర్ లో శుభాకాంక్షలు
- తెలుగు రాష్ట్రాల్లో కేక్ కటింగ్, అన్నదానం చేస్తున్న జగన్ అభిమానులు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. "వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

వివరాలు 2లో..

## టీడీపీ జిల్లా అధ్యక్షుల పేర్లను ప్రకటించిన చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:టీడీపీ లోక్‌సభ నియోజకవర్గ (జిల్లా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను పార్టీ అధినేత చంద్రబా బు ఎంపిక చేశారు. ఎంపికైన నేతల పేర్ల జాబితాను టీడీపీ అధికారికంగా ప్రకటించింది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో అంకితభావంతో కష్టపడుతున్న కార్యకర్తలకు ఈ ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చినట్లు

వివరాలు 2లో..

## గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు



- మావోయిస్టులకు మద్దతిచ్చారన్న ఆరోపణలతో గాదె ఇన్నయ్య అరెస్ట్
- జనగామ జిల్లాలోని అనాథాశ్రమంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ
- మావోయిస్టు నేత వికల్ప్ అంత్యక్రియల్లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారని అభియోగం
- ఉపా, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు
- ఎన్ఐఏ కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

వివరాలు 2లో..



## అర్ధాంగి పుట్టినరోజు సందర్భంగా మంత్రి లోకేశ్ ఎమోషనల్ ట్వీట్

- నారా బ్రహ్మణికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్
- స్ఫూర్తివంతమైన మహిళ భార్యగా దొరకడం తన అదృష్టమన్న మంత్రి
- హ్యాపీ బర్త్ డే వదినమ్మా అంటూ లోకేశ్ అభిమానుల పోస్టులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఈ రోజు సోషల్ మీడియాలో ఓ భావోద్వేగ పోస్టు పెట్టారు. తన అర్ధాంగి నారా బ్రహ్మణి పుట్టిన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# దేశంలో పౌర చైతన్యం క్షీణిస్తున్నదా?

ప్రజాస్వామ్య వ్యవస్థ కేవలం ఎన్నికలు, ఓట్లు, ప్రభుత్వాల మార్పిడికే పరిమితం కాదు. పౌరులలో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, సమాజంపై స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం సజీవంగా నిలుస్తుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, లౌకికవాదం, జాతీయ ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలు సమాజంలో బలపడాలంటే అవి చిన్ననాటినుంచే పౌరుల మనసుల్లో నాటుకుపోవాలి. ఇలాంటి విలువలను తీర్చిదిద్దే ప్రధాన సాధనం సామాజిక శాస్త్రాలు. అయితే నేటి పరిస్థితుల్లో ఈ సామాజిక శాస్త్రాలు విద్యా వ్యవస్థలో, సమాజంలో క్రమంగా పక్కకు నెట్టబడుతున్నాయి. ఇది భవిష్యత్ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హెచ్చరికగా భావించాలి. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం.మన దేశం ప్రజాస్వామ్యమని గర్వంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రజాస్వామ్యానికి అవసరమైన పౌర చైతన్యం రోజు రోజుకు తగ్గిపోతోంది. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు పెరిగి "నేను-నాది" అనే సంకుచిత భావన సమాజాన్ని కబళిస్తోంది. ఫలితంగా కుల, మత, ప్రాంతీయ విభేదాలు బలపడుతూ, సామాజిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. దీనివల్ల దేశాభివృద్ధే గుదిబండగా మారుతోంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి సమాజాన్ని అర్థం చేసుకునే శాస్త్రాలైన చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, భూగోళ శాస్త్రం వంటి సామాజిక శాస్త్రాలపై పెరిగిన నిర్లక్ష్యం. నేటి విద్యా వ్యవస్థలో వైద్య, ఇంజినీరింగ్, శాస్త్రసాంకేతిక, వాణిజ్య విద్యలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే సామాజిక శాస్త్రాలను రెండో స్థాయికి పరిమితం చేస్తున్నాం. సాంకేతిక నైపుణ్యం ఉన్న వారు అవసరమే కానీ, సామాజిక అవగాహన లేని వ్యక్తులతో దేశాన్ని సరైన దిశలో నడిపించడం సాధ్యం కాదు. ఓటు హక్కు ఎందుకు విలువైనది ప్రజాప్రతినిధులను ఎన్నుకునేటప్పుడు ఏ అంశాలను పరిశీలించాలి ప్రభుత్వాలు చేసే విధానాలు మన జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయి పౌరులుగా మన బాధ్యతలు ఏమిటి ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత సామాజిక శాస్త్రాలదే. కానీ నేటి తరానికి ఈ అంశాలు సరిగా బోధించబడకపోవడం వల్లే ఓటు విలువ తగ్గిపోతుంది, ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో అపసవ్య ధోరణులు పెరుగుతున్నాయి. సామాజిక శాస్త్రాలను కేవలం పరీక్షల కోసమే చదివి ఉద్యోగాలు సాధిస్తే, వాటి అసలైన ఉద్దేశం నెరవేరినట్లుకాదు. చరిత్ర తెలియని తరానికి దేశ గతం అర్థం కాదు. ఆర్థిక శాస్త్రంపై అవగాహన లేనివాళ్లకు అసమానతల అసలు కారణాలు తెలియవు. పౌరశాస్త్రం తెలియకపోతే రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, విధులు స్పష్టంగా అవగతం కావు. ఫలితంగా బాధ్యత లేని పౌర సమాజం తయారవుతుంది. ఈ పరిస్థితుల్లో నైతిక ప్రవర్తన పెంపొందించే మార్గాలపై చర్చ అవసరం. ఈ సందర్భంలో చైనాలో అమలులో ఉన్న సోషల్ క్రెడిట్ స్కోర్ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చింది. పౌరులు చేసే పనుల ఆధారంగా వారికి మంచి లేదా చెడు రేటింగ్ ఇస్తూ, మంచివారికి ప్రోత్సాహం, తప్పులు చేసిన వారికి పరిమితులు విధించే విధానం ఇది. సామాజిక సేవలు, రక్తదానం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం, పేదలకు దోహదం, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడం వంటివన్నీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుతాయి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, సామాజిక బాధ్యతారాహిత్యం, తప్పుడు ప్రచారాలు వంటి చర్యలు క్రెడిట్‌ను తగ్గిస్తాయి. ఈ విధానం అక్కడ ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ, నిఘా వ్యవస్థల సహాయంతో అమలవుతోంది. అయితే భారతదేశంలో ఇలాంటి విధానం అమలు చేయాలంటే వ్యక్తిగత స్వేచ్ఛలు, రాజ్యాంగ హక్కులు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయినప్పటికీ నైతిక ప్రవర్తనకు ప్రోత్సాహం ఇచ్చే విధానాలపై కనీసం సమగ్ర చర్చ జరగడం అత్యావశ్యకం. మరింత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ తరహా బాధ్యత ప్రమాణాలను రాజకీయ పార్టీలకు, నాయకులకు వర్తింపజేయడం. ఎన్నికల హామీలు, పాలనలో పారదర్శకత, అవినీతిపై చర్యలు, ప్రజలకు జవాబుదారీతనం వంటి అంశాలను మదింపు చేసే సోషల్ క్రెడిట్ స్కోర్ సామాజిక పరపతి విలువ (స్వతంత్ర వ్యవస్థ) పరిధిలోకి తీసుకువస్తే.. రాజకీయ అవినీతి గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. అప్పుడే ప్రజాస్వామ్య విలువలు బలపడతాయి. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం. ప్రభుత్వాలు, విద్యావేత్తలు, మేధావులు, పౌర సమాజం కలిసి ఈ విషయాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి. సామాజిక శాస్త్రాల పునరుజ్జీవనం లేకుండా ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. విలువలను అర్థం చేసుకుని జీవించే పౌరులే దేశాన్ని నిజమైన అర్థంలో అభివృద్ధి పథంలో నడిపించగలరు.

# గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది.నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహిత (దీఎ్)లోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు.ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్నకు నిధులు చేరవేస్తున్నారన్న ఆరోపణలతో అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఖమ్మంకు చెందిన వైద్యుడు డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్‌తో పాటు మరికొందరి పేర్లను చేర్చారు.గతంలో నక్సలైట్‌గా ఉండి, ఆ తర్వాత సామాజిక కార్యకర్తగా మారిన ఇన్నయ్య, ప్రభుత్వ విధానాలను, ముఖ్యంగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎన్ఐఏ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా అరెస్టుతో మావోయిస్టు సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లపై ఎన్ఐఏ తన దృష్టిని మరింత కేంద్రీకరించినట్లు స్పష్టమవుతోంది.

# వారి సహకారంతోనే 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు చేపడుతున్నాం

- మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. "ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు" అని ఎమ్మెల్యే మిరియాల శిరీషా అన్నారు. మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలువైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమేహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

# పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

- మొదటి పేజీ తరువాయి

హర్షణీయమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఫారసుతో ఈ నిధులు మంజూరు కావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీని వల్ల కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.కొండగట్టు ఆలయ అభివ ృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా నిధులు కేటాయించకపోగా, ఆర్జిత సేవల ఛార్జీలను పెంచి భక్తులపై అదనపు భారం మోపుతోందని ఆరోపించారు.
భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటాయించి, అన్ని
విధాలుగా అభివ ృద్ధి చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.టీటీడీ నిధులతో నిర్మించనున్న సత్రం పూర్తయితే కొండగట్టు దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి. దుండగులు రెండు కార్లలో అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. తొలుత ఈ ఘటనలో పదిమంది చనిపోయారని ప్రకటించారు. ఆ తర్వాత మ ృతులు తొమ్మిది మంది అని స్పష్టత ఇచ్చారు.
సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, అప్పటికే దుండగులు పారిపోయారని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాల్పులు జరిగిన ఏరియా చుట్టుపక్కల బంగారు గనులు ఉన్నాయని, అక్కడ కార్మికులే ఎక్కువగా ఉంటారని పోలీసులు వివరించారు. కాగా, ఈ నెలలో దక్షిణాఫ్రికాలో ఇది రెండో సామూహిక కాల్పుల ఘటన. డిసెంబరు 6న ప్రిటోరియా సమీపంలో జరిగిన కాల్పుల్లో మూడేళ్ల చిన్నారిసహా 10 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద పొరపాటు

- మొదటి పేజీ తరువాయి

బీజేపీతో కలిపి చూడడం పొరపాటు అని అభిప్రాయపడ్డారు. సంఘ్ ఎవరి పట్ల విరోధభావంతో పనిచేయదని, హిందూ సమాజ ఐక్యత, సౌహార్ద్రత కోసమే పనిచేస్తుందని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. చాలామందికి ఆర్ఎస్ఎస్ అనే పేరు మాత్రమే తెలుసని, కానీ ఆర్ఎస్ఎస్ ఎలాంటి కార్యకలాపాలు నిర్వర్తిస్తుందో తెలియదని అన్నారు. సంఘ్ అభివ ృద్ధి చెందడం కొందరికి నచ్చని విషయం అని వ్యాఖ్యానించారు. కేవలం హిందూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఆర్ఎస్ఎస్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని భగవత్ ఉద్ఘాటించారు.

# జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద 'సిరిమల్లె శారీస్' షోరూమ్‌ను ప్రారంభించిన హీరోయిన్ సమంత




ప్రముఖ నటి సమంత ఈ రోజు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఫ్యాషన్ ప్రియులు, సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు మరియు సమంత అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందరరేగా సమంత మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చీరలు ప్రతి అమ్మాయికి మంచి స్నేహితురాళ్లు అని అభివరి?ంచారు. ఈ సిరిమల్లె షోరూమ్ లో శారీ కలెక్షన్లు చాలా బాగున్నాయి అని తెలిపారు.
అంతేకాదు, భారతీయ హస్తకళలు మరియు చేనేత శారీల ప్రాధాన్యతను కూడా సమంత వివరించారు భారతదేశపు సంపన్న సాంస్క ృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. సిరిమల్లె శారీస్ షోరూమ్ వ్యవస్థాపకురాలు సౌజన్య మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ షోరూమ్ ప్రారంభం తమ బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. నాణ్యత, నమ్మకం, వినియోగదారుల సంత ృప్తి పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు మరియు సంప్రదాయాలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉండే ప్రతి కలెక్షన్స్ కస్టమర్ అభిరుచి మేరకు తయారు చేయిస్తామని అన్నారు.

## అన్న జగన్ కు బర్త్ డే విషెస్ తెలిపిన షర్మిల

- మొదటి పేజీ తరువాయి

వంటి నేతలు జగన్ కు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ పరమైన విభేదాలతో దూరమైన సోదరి షర్మిల... జగన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

- మొదటి పేజీ తరువాయి

మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నా" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో జగన్ సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రల్లో ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షుల పేర్లను ప్రకటించిన చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు పేర్కొన్నారు. అభ్యర్థుల సామర్థ్యంతో పాటు సామాజిక సమీకరణాలు, సీనియారిటీ, విధేయత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు.

## అర్ధాంగి పుట్టినరోజు సందర్భంగా మంత్రి లోకేశ్ ఎమోషనల్ ట్వీట్

- మొదటి పేజీ తరువాయి

రోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. 'జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులు, చీకటి వెలుగుల్లో, కష్టనష్టాల్లో నేను ధైర్యంగా నిలబడటానికి ఒకే కారణం స్ఫూర్తివంతమైన మహిళ భార్యగా ఉండటమే.. హ్యాపీ బర్త్ డే బ్రహ్మణి' అంటూ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. బ్రహ్మణితో కలిసి దిగిన ఫొటోను ఆయన ఈ పోస్టుకు జతచేశారు. కాగా, మంత్రి నారా లోకేశ్ అభిమానులు 'హ్యాపీ బర్త్ డే వదినమ్మా' అంటూ ఎక్స్ లో పోస్టులు పెడుతున్నారు.

## అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

- మొదటి పేజీ తరువాయి

డిసెంబరు 17 నాటికి భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఉపగ్రహం... మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించి కూలిపోతుందని వివరించింది. అయితే, దీనివల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదని, అదే సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి కూడా ఎలాంటి ముప్పు లేదని స్పేస్ ఎక్స్ స్పష్టం చేసింది. భూవాతావరణంలోకి ప్రవేశించగానే, ఆ శాటిలైట్ కాలిపోతుందని తెలిపింది. కాగా, కూలిపోతున్న స్టార్ లింక్ శాటిలైట్ శకలాలను వరల్డ్ వ్యూ-3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి ఫొటోలు తీసింది.

## థాంక్యూ షర్మిలమ్మ... బర్డ్ డే విషెస్ ట్వీట్ కు జగన్ రిప్లయ్

**జగన్ పుట్టినరోజు**

**సోషల్ మీడియాలో విషెస్ వెల్లువ**

**సోదరుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షర్మిల**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ నేడు (డిసెంబరు 21)



పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందరరేగా ఆయనకు సోషల్ మీడియాలో జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు జగన్ పుట్టినరోజును ఘనంగా జరిపాయి. కాగా, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కూడా తన సోదరుడికి బర్త్ డే విషెస్ తెలిపారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనసూర్తిగా కోరుకుంటున్నా అని ట్వీట్ చేశారు. షర్మిల ట్వీట్ కు జగన్ స్పందించారు. థాంక్యూ షర్మిలమ్మ అంటూ రిప్లయ్ ఇచ్చారు. జగన్ స్పందనతో వైసీపీ అభిమానులు ఆనందంతో పొంగిపోతున్నారు. గత కొంతకాలంగా జగన్, షర్మిల మధ్య విభేదాలు తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ పుట్టినరోజు సందరరేగా షర్మిల శుభాకాంక్షలు తెలపడం, జగన్ కూడా షర్మిలమ్మ అంటూ స్పందించడం అభిమానులను ఆనందానికి గురిచేసింది.

# 250 మందికి వైద్య పరీక్షలు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 21ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని బాపట్ల యజ్ఞ హాస్పిటల్స్ గుండె జనరల్ వైద్య నిపుణులు బెల్లంకొండ యజ్ఞ శ్రీకాంత్ అన్నారు.కర్లపాలెం మండలం పెదగోల్లపాలెం గ్రామంలో బాపట్ల యజ్ఞ హాస్పిటల్స్ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో బిపి,షుగర్,గుండె,జనరల్,ఎముకలు,కీళ్ల ,స్త్రీల వ్యాధులు, మెదడు వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్,హైదరాబాద్ యశోద హాస్పిటల్ ఉపేంద్ర చౌదరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏ సమస్యలు లేకుండా మనం ఆరోగ్యం ఉండాలంటే తరచు ఉచిత క్యాంపు లలో నిర్వహించే



వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు.మొత్తం 250 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బెల్లంకొండ వెంకటేశ్వరరావు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# క్రీస్తు చూపిన మార్గంలో చంద్రబాబు ప్రజల సుఖసంతోషాలు, పేదరిక నిర్మూలనకు కృషి

### నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 21 : చిలకలూరిపేట : ద్వేషించేవారిని కూడా ప్రేమించాలని చెప్పిన మహోన్నతుడైన ఏసు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుంటున్నామని, ఆ ప్రభువు ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలనే గొప్ప సందేశం ఈ పండుగ తెలియచేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి కేక్ కట్ చేసి, చిన్నారులకు తినిపించి వేడుకల్ని ప్రారంభించి, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగాన్ని ఉద్దేశించి మాట్లాడారుజగన్ లాగా చంద్రబాబు అప్పులు చేసి ప్రజలకు తిప్పలు తీసుకురా వడం లేదు. సమర్థత, అనుభవం, కష్టంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాంప్రజలందరి సంతోషం, సుఖశాంతులే లక్ష్యంగా, పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యంగా దళితవాడల అభివృద్ధికి ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించిన నాయకుడు ఆయనొక్కడేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మైనారిటీ క్రైస్తవ యువత ఉన్నతవిద్య కోసం గతంలో చంద్రబాబు అమలుచేసిన అంబేద్కర్ విదేశీ విద్యపథకాన్ని జగన్ నీరుగార్చాడన్నారు. పేదలకు కష్టమొస్తే వెంటనే స్పందించే మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆలోచనలు. పనితీరును ప్రతి ఒక్కరూ గమనిం చాలన్నారు పేదలు సంతోషంగా ఉండాలంటే అది టీడీపీ, కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని, చంద్రబాబు వంటి నాయ కుడు ఉంటేనే రాష్ట్రసంపద పెరిగి, పేద, మధ్య తరగతి వర్గాలకు చేరుతుందన్నారు. జగన్ లాగా అప్పులు చేసి గొప్పలకు పోయి, ప్రజలకు తిప్పలు తేకుండా... కష్టం, సమర్థత, అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు పాలనే ప్రజలకు మేలు చేస్తుందన్నారు.ఒక్కరోజు కష్టపడ్డ మీ భవిష్యత్ కోసం ... టీడీపీ నాయకత్వం ఐదేళ్లు కష్టపడుతోంకష్టాలు తొలగిపోయి, బీదలకు మంచి భవిష్యత్ చేకూరాలని, అందుకోసం 15 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని, ప్రభువుని వేడుకోవాలన్నారు. మీరు ఒక్కరోజు కష్టపడి ఓటేస్తే, ఐదేళ్లపాటు మీకోసం కష్టపడే నాయకత్వం దొరకడం మీ అందరి అదృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వమే సూపర్-6 సహా , పలు పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి, సమాజహితం, రాష్ట్రక్షేమం కోరుకోవాలని, అదే ఏసుక్రీస్తు మనకు చూపిన సన్మార్గమని ప్రత్తిపాటి హితవుపలికారు. వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడన్నారు. క్రీస్తుబోధనలు ఆచరణలో పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆ కరుణామయునికి ఇచ్చే గొప్పకానుకని ప్రత్తిపాటి తెలిపారు. సెమీక్రిస్మస్ ను ఘనంగా నిర్వహించిన పార్టీ ఎస్సీ సెల్



ప్రతినిధులందరికీ పేరుపేరునా ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కొండా వీరయ్య, పట్టణ అధ్యక్షులు కుల్లి చిన్న బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు

# హ్యాపీ హ్యాపీ జగన్ బర్త్డే



స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) డిసెంబర్ 21:పెడన నియోజకవర్గం లోని గూడూరు, పెడన, బంటుమిల్లి, కృత్తి వెన్ను మండలం లో ఇంచార్జి ఉప్పాల రమేష్ (రాము) అదేశల మేరకు ప్రతి గ్రామలోని వైస్సార్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గూడూరు మండలం %ంఎ% సెల్ నాయకుడు బడుగు సామెలు ఆధ్వర్యంలో కలపటం గ్రామం లో ముందుగా డాక్టర్,బి.ర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జగన్ పోస్టర్ కు పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేసి టపాసులు కాల్చి భారీగా అభిమానులు సంబరాలు చేసుకున్నారుఈ కార్యక్రమం లో కర్రే రాఘవలు,రాంబాబు, నరేష్, తంబి,అంజి,మాధవరావు, క్రీస్తు రాజు, ఆదాము, వెంకటరత్నం, నాన్ని, విజయ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

### జగన్న పుట్టినరోజు సందర్భంగా
### 30మంది విద్యార్థులకు పరుపులు స్టేషనరీ పంపిణీ



భట్టిప్రోలు పెన్ పవర్ డిసెంబర్, 21:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండల పరిధిలోని శ్రీ తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో బిసి హాస్టల్ నందు నివాసం ఉంటున్న 30 మంది విద్యార్థులకు భట్టిప్రోలు మండల కన్వీనర్ శ్రీ పడమటి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఓలేరు గ్రామానికి చెందిన లాయర్ ఉన్నవ చంద్రశేఖర్ గారు పెట్ల కిరణ్ కుమార్ గారి సహాయ సహకారాలతో పరుపులు మరియు నోట్ బుక్స్,పెన్నులు,స్కేల్,రబ్బరు తో పాటు పండ్లు ముఖ్య అధితులుగా విచ్చేసిన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ వరికూటి అశోక్ బాబు గారు చేతుల మీదుగా పంచిపెట్టేరు.ఈ సందర్భంగా అశోక్ బాబు గారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పరుపులు స్టేషనరీ పంచిపెట్టేటం చాలా సంతోషంగా ఉందన్నారు, ముందు ముందు రోజుల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వైసీపీ నాయకులకు కార్యకర్తలకు అశోక్ బాబు గారు పిలుపునిచ్చారుఈ క్రమంలో అశోక్ బాబు గారితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్...

పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 21.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం జిల్లాలో అసాంఘిక మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలనే లక్ష్యంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ, అట్టి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.ఈరోజు మధ్యాహ్నం సుమారు 01:00 గంటల సమయంలో పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరు - మంగళగిరి రోడ్డులో ఒక ప్రముఖ ఆసుపత్రి వెనుక ఉన్న జీవీర్ ప్రైమ్ అనే హోటల్లో అసాంఘిక కార్యకలాపాలు(ఆర్గనైజ్డ్ వ్యభిచారం) జరుగుతున్నాయని టాస్క్ ఫోర్స్ బృందానికి సమాచారం రాగా, ఎస్పీ ఆదేశాల మేరకు, ఎస్బి సీఐ దిశానిర్దేంలో టాస్క్ ఫోర్స్ సీఐ గారి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయంతో టాస్క్ బృందం వారు వ్యభిచారం నిర్వహిస్తున్న వారిపై దాడి చేయడం జరిగింది.ఈ దాడిలో వ్యభిచారం నిర్వహిస్తున్న 7 గురు స్త్రీలు, 9 మంది పురుషులు (విటులు), ఒక మేనేజర్, ఒక ఆర్గనైజర్ మొత్తం 18 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి11 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.తగుచర్యల నిమిత్తం పెద్దకాకాని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.జిల్లాలో వ్యభిచారం, కోడిపందాలు, సింగిల్ నెంబర్ లాటరీలు వంటి చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు , నిర్వహించే వారు, వాటికి సహకరించే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు



# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 21 : చిలకలూరిపేట : నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిర్వహించారవైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా చిలకలూరిపేటలో విడదల రజిని నివాసం వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు. ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ జగన్ రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కూడా ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఇచ్చిన మాట కోసం ప్రజల పక్షాన నిలబడి, ఢిల్లీ అధిష్టానాన్నే ఢీకొన్న ధైర్యశాలి నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.విడిపోతే ఓడిపోతామనే భయాన్ని కూటమి నేతలకు చూపించిన ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పేర్కొన్నారుఅనంతరం విడదల రజిని నివాసం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఫ్రూట్స్ పంపిణీ



చేశారుతదుపరి ఎడ్లపాడు మండలం సొలస గ్రామంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మద్దూరి విజయ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విడదల రజిని ప్రారంభించారు. సొలస గ్రామంలో పర్యటించిన ఆమె వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన పార్టీ కార్యకర్తలకు విడదల రజిని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

# భట్టిప్రోలు మహిళా కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు.




.భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్, 21:మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో హార్వెస్ట్ ఇండియా ఇన్స్టిట్యూషన్స్, ఆధ్వర్యంలో ఆదివారం

### . ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆనందబాబు.

రాత్రి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా, జడ్పిటిసి సభ్యులు తిరువీదుల ఉదయ భాస్కరి లు ముఖ్య అతిదులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు క్రైస్తవ సోదర%-%సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రేమ, శాంతి,సేవ వంటి మహోన్నత విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల నిర్వాహకులకు, కార్యక్రమానికి హాజరైన గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండలానికి చెందిన కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనగ వేడుకలు ఘనంగా జరిగాయి

### 13 ఏళ్ల మైనర్ బాలికపై సామూహిక
### అత్యాచారానికి పాల్పడిన నలుగురు నిందితులు అరెస్ట్...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 21.ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో, మంగళగిరి టౌన్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో 13 ఏళ్ల మైనర్ బాలికను నలుగురు నిందితులు మాటల్లో పెట్టి, ఒక ఆటోలో ఎక్కించుకొని వివిధ నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి పలుమార్లు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.అత్యాచారం అనంతరం బాలిక కేకలు వేయడంతో, స్థానికులు స్పందించి ఆమెను రక్షించగా, బాధితురాలు ఇంటికి చేరుకుని జరిగిన ఘటనను తన తల్లికి వివరించిందని, బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సంబంధిత ఐపీసీ సెక్షన్లతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వివరించారు.దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు, ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడే వారిపై చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందనే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో, గుంటూరు నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో, మంగళగిరి టౌన్ సీఐ వీరాస్వామి తమ సిబ్బందితో కలిసి నిందితులను పోలీస్ స్టేషన్ నుండి నడిరోడ్డుపై నడిపిస్తూ న్యాయస్థానానికి తరలించారు.
ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికల భద్రత, రక్షణకు గుంటూరు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను ఏ మాత్రం సహించబోమని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే మహిళలు మరియు బాలికలపై ఎక్కడైనా నేరాలు జరిగినట్లు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా పోలీస్ అధికారులను, డయల్ 112 నంబర్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలను కోరారు

## ప్రజల ఆరోగ్య రక్షణే
## కూటమిప్రభుత్వ తొలి ప్రాధాన్యత



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 21 : చిలకలూరిపేట: ప్రజల కనీస అవసరాలు తీర్చడం, ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతని, పేదలు ఎలాంటి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై బాధపడకూడదన్న సదుద్దేశంతోనే ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రెండు చుక్కలతో జీవితాలను కాపాడుకోవచ్చనే వాస్తవాన్ని చిన్నారుల తల్లిదండ్రులు గ్రహించాలని, పల్స్ పోలియో ఆవశ్యకతను గుర్తించాలని ఆయన సూచించారు.ఆదివారం పురుషోత్తమపట్నంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రి వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన 40వ ఉచిత కంటి-గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం పట్టణంలోని ఆదిఆంధ్రా కాలనీలో పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అనారోగ్య సమస్యలతో ప్రజలు బాధపడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యంప్రజల ఆరోగ్య రక్షణకోసం దేశచరిత్రలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా పాటుపడుతున్నారని, ఆయన చూపిన మార్గంలో తమవంతుగా నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవల్ని అందిస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఆరోగ్యరంగంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు. అనారోగ్య రహిత చిలకలూరిపేటే లక్ష్యంగా ప్రజలకు వైద్యసేవలు అందించడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని ప్రత్తిపాటి స్పష్టంచేశారురెండు చుక్కలతో జీవితాంతం రక్షరాష్ట్రవ్యాప్తంగా 5 సంవత్సరాల లోపున్న 54 లక్షల మంది చిన్నారులకు కూటమిప్రభుత్వం పోలియో చుక్కలు వేయిస్తోందని, రెండు చుక్కలతో చిన్నారులకు జీవితాంతం రక్షణభిస్తుందనే నిజాన్ని ప్రతి తల్లీతండ్రీ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. పోలియో రహిత సమాజానికి అందరూ సహకరించాలని, ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు హర్షిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, తోట బ్రహ్మస్వాములు, తోట రామ్మూర్తి, కంచర్ల శ్రీనివాసరావు, డాక్టర్ పెద్ది నవీన కృష్ణ, డాక్టర్ కిరీటి రతన్, డాక్టర్ రవి, మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీమ్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో
## పోలియో చుక్కల కార్యక్రమం.




భట్టిప్రోలు, పెన్ పవర్ డిసెంబర్21: భట్టిప్రోలు మండల పరిధిలో ఆదివారం ప్రభుత్వం చేపట్టిన పోలియో చుక్కలు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మండల పరిధిలో యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు. మండలంలోని పెదపులివర్రు సచివాలయ పరిధిలో గుత్తవారి పాలెం మండల పరిషత్ స్కూల్ నందు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి వెల్లటూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ అబ్రహం లింకన్ అధ్యక్షతవహించగా ముఖ్యఅతిథిగా భట్టిప్రోలు మండల అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.వారు సందర్భంగా మాట్లాడుతూ దీనివలన అంగవైకల్యంను నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉషారాణి అంగన్వాడీ కార్యకర్తలు జి రాజ్యలక్ష్మి,విజయ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు..
## రెవెన్యూ మంత్రి సత్య ప్రసాద్ లకు కృతజ్ఞతలు....



భట్టిప్రోలు పెన్ పవర్ డిసెంబర్, 21: .... రైతు పక్షపాతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ లు మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నిషేధిత భూముల జాబితా నుంచి బాపట్ల జిల్లాలో పట్టాదారు భూములను తొలగించాలని ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ జనతాదళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు హర్ష%శ%. వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి రెవిన్యూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ముఖ్యమంత్రి.. రెవిన్యూ మంత్రి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో నిషేధిత భూముల జాబితా చుక్కల భూముల జాబితా నుంచి భూములను తొలగించడం పై తీసుకున్న నిర్ణయం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ జిల్లా జాయింట్ కలెక్టర్ భావన రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి లకు ముఖ్యమంత్రి ప్రశంసించడం పట్ల సాయిబాబు సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు ధన్యవాదములు తెలిపారు.. పట్టాదారు భూముల సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో పాటు ఇతర జిల్లా అధికారులు సత్వరం చర్యలు తీసుకోవడం పట్ల సాయిబాబు. హర్షం వ్యక్తం చేశారు..

## రైతాంగానికి మేలు చేయడంలో కూటమిప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిరూపించుకుంది

**జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి నూతన గోదాము, దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 21 : చిలకలూరిపేట: రైతుల ప్రయోజనాల దృష్ట్యా, పంట ఉత్పత్తుల నిల్వకు ఉపయోగపడేలా రూ.5.60 కోట్లతో 2,600 టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాము..దుకాణ సముదాయం... ఇతర భవనాల్ని జీడీసీఎంఎస్ యంత్రాంగం ఎల్లప్పుడూ జిల్లా రైతాంగానికి అందుబాటులో ఉంచాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి సూచించారు. ఆదివారం ఆయన నరసరావుపేట సమీపంలో సత్తెనపల్లి రోడ్డులో జీడీ.సీ.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భారీ గోదాము, దుకాణ సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, డీ.సీ.ఎం.ఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబులతో కలిసి ప్రారంభించి, సభనుద్దేశించి మాట్లాడారు. సభ అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవవ్యవసాయానికి, రైతాంగానికి అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులందరం రైతుల పక్షాన నిలుస్తున్నామని, వారి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీడీసీఎంఎస్ యంత్రాంగం రైతులకు సేవలదించడంలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు



నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతోనే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పంచసూత్రాలను ప్రవేశపెట్టారని, రైతాంగం వాటిని తూ.చ తప్పక అమలు చేస్తే వ్యవసాయంలో ఎదుర్కొనే ఒడిదొడుకుల్ని అధిగమించవచ్చన్నారు. విత్తనాలు, ఎరువులు సహా యాంత్రీకరణ పరికరాల అందజేత, మద్ధతు ధర అమల్లో కూటమిప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిలుస్తోందన్నారు. జీడీసీఎంఎస్ విభాగం రైతులకు ఉపయోగపడే విధానాలు, నిర్ణయాలతో పారదర్శ కంగా సేవలు అందించాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, డీఎం హరిగోపాల్ , కూటమి నాయకులు, జిల్లా రైతు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ వద్దు బ్రో, స్పోర్ట్స్ ముద్దు బ్రో, ఏపీ ఈగల్ చీఫ్ ఆకే.రవికృష్ణ...



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 21.విజయవాడ పటమటలోని ఫన్‌టైమ్స్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 10వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ కార్యక్రమమునకు ఐజీ అకే.రవికృష్ణ, ఈ సందర్భంగా ఐజీ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత మరియు సమాజాన్ని కబళిస్తున్న డ్రగ్స్ మత్తు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారుక్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం పెంపొందుతాయని, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు క్రీడలే సరైన ప్రత్యామ్నాయమని ఐజీ తెలిపారు.రాష్ట్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా నిలవాలని ఆయన కోరారుటేబుల్ టెన్నిస్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.గంజాయి, డ్రగ్స్ పై సమాచారం ఉన్నచో ఈగల్ సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, యు ట్యూబ్,త్రీడ్స్ యొక్క ఐడి ఈగ్లెప్ 1972.ద్వారా 24ఐ 7 ఎపుడైనా సమాచారం అందించవచ్చుఈగల్ వాట్స్ యాప్ నెంబర్ 8977781972 24ఐ7 ఎప్పుడైనా సమాచారం అందించవచ్చుగంజాయి, డ్రగ్స్ పై ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచబడతాయి.

## చాయ్ విత్ జనసైనిక్స్' కార్యక్రమం.. అంబటి కుమార్...

పెన్ పవర్, గుంటూరు, డిసంబర్, 21.:గుంటూరు నగరంలోని స్థానిక 48వ వార్డు రెడ్డి పాలెం గవర్నమెంట్ హై స్కూల్ వద్ద జనసేన డివిజన్ అధ్యక్షులు అంబటి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "చాయ్ విత్ జనసైనిక్స్" కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మరియు రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు పాల్గొనడం జరిగింది.ముందుగా మన నాయకులు 48వ వార్డులో జనసేన నాయకులతో, జనసైనికులతో పాదయాత్రగా సందర్శించడం జరిగింది. వాడవాడలా తిరుగుతూ.. ప్రజలతో మమేకమవుతూ.. వారి నుండి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం 'చాయ్ విత్ జనసైనిక్స్' కార్యక్రమంలో స్థానికంగా ఉన్న సమస్యలు ప్రజల వద్ద నుండి, జనసైనికుల నుండి తెలుసుకోవడం జరిగింది.48వ వార్డులో త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఉందని



స్థానికులు వివరించారు. వెంటనే అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలు పరిష్కరించే విధంగా చెర్యలు చేపట్టాలని మునిసిపల్ అధికారులకి విజ్ఞాపన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ నాయకులు, నగర కమిటీ నాయకులు, వీరమహిళా విభాగం నాయకులు మరియు జనసైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు



పెన్ పవర్, డిసెంబర్ 21, అద్దంకి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సంతమాగులూరు లో మాజీ సర్పంచ్ స్వర్గీయ గడ్డం వెంకటరెడ్డి( లిక్కు) కుమారులు గడ్డం సుబ్బారెడ్డి గడ్డం నర్సిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలలో సుబ్బారెడ్డి, నర్సిరెడ్డి సోదరుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అద్దంకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తో అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సంతమాగులూరు సెంటర్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగన్ బర్తడే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏల్చూరులోనూ అన్నదానం, కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో గడ్డం సోదరులు సుబ్బారెడ్డి, నర్సిరెడ్డి,వైసీపీ మండలం కన్వీనర్ వూట్ల నాగేశ్వరావు,జడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు , ఇల్లూరి లక్షి శేషు,మన బాలభారతి పాఠశాల డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేవరపల్లి లక్ష్మారెడ్డి, విప్పల ముసలారెడ్డి, బండి కోటిరెడ్డి వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించండి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 21 : యడ్లపాడు: తల్లిఒడిని మించిన లాలన, ప్రేమ అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అందించాలని, అంగన్ వాడీ సిబ్బంది ప్రతి బిడ్డను కంటికి రెప్పలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం యడ్లపాడు మండలం జగ్గాపురంలో రూ.15 లక్షలతో నిర్మించిన నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.. అనంతరం అక్కడ నిర్వహించిన సీమంతం కార్యక్రమలో పాల్గొని మహిళలకు పసుపు-కుంకుమ, గాజులు, నూతన వస్త్రాలు అందించారు. తర్వాత చిన్నారులకు భోగిపళ్లు పోసి, వారితో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారచిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించంఅంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్ని తమ సొంత బిడ్డల కంటే మిన్నగా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, తల్లిదండ్రుల వద్ద కంటే తమవద్దే పిల్లలు ఎక్కువ సేపు ఉంటారనే వాస్తవాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. చిన్నారుల్ని ఆడించి..లాలించి..వారికి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. పసివారితో గడపడం దేవుడిచ్చిన వరంలా, గొప్ప అదృష్టంలా భావించాలని, ఎన్ని అసంతృప్తులు, చికాకులు ఉన్నా అన్నీ పక్కనపెట్టి, పిల్లల్ని ప్రేమగా అక్కున చేర్చుకోవాలన్నారు. జగ్గాపురం సమస్యలు పరిష్కరిస్తామని, కూటమిప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు తప్పకుండా అందుతాయని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు, సమర్థత.. ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, స్వార్థపరులు, దోపిడీదారులైన రాజకీయ నాయకుల్ని నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలోజనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, మద్దినేని సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, మద్దూరి శ్రీనివాసరావు రెడ్డి, శివరాం కృష్ణ, సర్పంచి ముద్దన తులసమ్మ, స్థలదాత రామారావు, గ్రామ పార్టీ నాయకులు పోపూరి శ్రీనివాసరావు, షేక్ బుడే, అంగన్వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రేపల్లె బీ.సీ సంక్షేమ బాలురు వసతిగృహంలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 21

సమగ్ర శిక్ష-ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా రేపల్లెలోని బి.సి సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగ స్థిరత్వాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నేడు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పి. ఉమాదేవి, జిల్లా కెరీర్ గైడెన్స్ మానసిక ఆరోగ్య కౌన్సిలర్ బాపట్ల జిల్లాలో నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఉమాదేవి మానసిక ఆరోగ్యం ప్రాధాన్యత, ఆలోచనలు బావోద్వేగాలను నియంత్రించుకోవడం, ఒత్తిడిని సానుకూలంగా ఎదుర్కొనే మార్గాలపై కళాశాల విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులు ఆసక్తితో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంలో కార్యక్రమం సార్థకంగా సాగింది. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమ అధికారి బి నాగేశ్వరరావు , సంక్షేమ అధికారి పాండురంగారావు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కడిగిన ముత్యం:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 21:

దేశమును కాపాడగలిగే సత్తా, ఎన్ని అవరోధాలు వచ్చినా ఎదుర్కొనే దమ్ము, ఈడీ కేసులలో కడిగిన ముత్యంలా బయటకు రాగలిగినది ఒక కాంగ్రెస్ పార్టీ నే అని మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యులు జే డి శీలం తెలియజేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంటా అంజిబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యులు శీలం పలు అంశాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రి శీలం మాట్లాడుతూ, ఎన్ డి ఏ కూటమి కాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై ఆరోపించిన కేసులని కూడా కొట్టివేయడం కేంద్ర అధికార పార్టీకి చెంప పెట్టెనన్నారు. కాంగ్రెస్ పార్టీ కడిగిన ముత్యంలా తిరిగి ప్రజా మద్దతును కూడగట్టుకొని దేశాన్ని నిర్దేశించే స్థాయికి కాంగ్రెస్ పార్టీ చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చేందుకు ప్రధాని మోడీ ప్రభుత్వం కుట్రపూరితమైన విధానాలను కొనసాగిస్తుందని మాజీ కేంద్రమంత్రి, జెడి శీలం దుయ్యబట్టారు. జాతిపితామహుడుకు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఇదేనా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఈవీఎం ల విషయమై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంతో ప్రజలు పక్షాన యుద్ధం చేస్తుందని మాజీ కేంద్రమంత్రి శీలం తెలిపారు. ప్రజలను విస్మరించిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణి నాయకులు సూచించారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర నాయకులు గంట అంజిబాబు మాట్లాడుతూ, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. సమాఖ్య వాద ఉద్యమంలో కనీసం పోరాట పటిమ చూపించలేదని కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలకు సమాధానము ఆనాటి రాజ్యసభ సభ్యులు కొణిదెల శివశంకర్ ప్రసాద్ ను అడిగి తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర విభజన సమయంలో మోడీకి మద్దతుగా వైఎస్ఆర్సిపి, టిడిపి, పార్టీలు పూర్తి మద్దతునిచ్చి ఆ నెపాన్ని కాంగ్రెస్ పార్టీపై వేసి తాము మాత్రం పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ఎప్పుడు ఏమి మాట్లాడతాడో తెలియని నాయకుడిని మనం ఎన్నుకున్నామని రాష్ట్ర ప్రజలు తలదించుకునేలా డీసీఎం వ్యాఖ్యలు ఉన్నాయని గంట అంజిబాబు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా కడిగిన ముత్యములా ప్రజల సమక్షంలో ప్రజల మెచ్చే అధికారంతో తిరిగి భారతదేశాన్ని ఏకతాటిపై నడిపే సాధనంగా తిరిగి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరొకసారి కాంగ్రెస్ పార్టీని కించపరిచే విధంగా, పార్టీ అధినేతల కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, త్యాగాలకు నిలయమైన గాంధీ కుటుంబం పై విషము చిమ్మే ప్రయత్నాలను కేంద్ర రాష్ట్ర అధికార పార్టీ నాయకులు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా బాబురావు, ఎస్వీఆర్ కుమార్, బక్క రోశయ్య, ధోనిపూడి రవిబాబు, శంకర్ రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణ మాట ఇస్తే అంతే..

అమరావతి: ఆ మంత్రి మాట ఇచ్చారంటే ఎలాంటి పని అయినా రోజుల వ్యవధిలో పూర్తి కావాల్సిందే. ఇక టార్గెట్ పెట్టారంటే అధికారులు ఖచ్చితంగా చేసి చూపించాల్సిందే. ఆయనే మంత్రి నారాయణ. రాజధాని అమరావతి గ్రామాల విషయంలో తన పనితీరు ఎలా ఉంటుందో మరోసారి నిరూపించుకున్నారు. అమరావతి విస్తరణలో భాగంగా పలు ప్రాజెక్టుల నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అమరావతి రైల్వే లైన్, రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుల కోసం 7 గ్రామాల్లో 16,666 ఎకరాలు భూసమీకరణ చేయనుంది. ఈ 7 గ్రామాల్లో వడ్డమాను కూడా ఒకటి. ఈనెల 10వ తేదీన ఈ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి మంత్రి నారాయణ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.

# నాయుడుపేటలో ఘనంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 21 రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నాయుడుపేట పట్టణంలో ఆదివారం సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో కేక్ కట్ చేసి పంచిపెట్టి,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే నాయుడుపేట పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారుఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,మాజీ నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,వైసిపి మాజీ జిల్లా కార్యదర్శి మద్దాలి మద్దాలి సోమశేఖర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, పెళ్ళాకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, నియోజకవర్గ వైసీపీ యువజన అధ్యక్షులు పాలేటి నాగార్జున,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ,వైసీపీ నాయకులు పాదర్తి హరినాథ్ రెడ్డి,బైనా మల్లికార్జున్ రెడ్డి,కౌన్సిలర్లు,దారా రవి,షేక్ షబ్బీర్,కావేరి పాకం అశోక్ కుమార్,సరిత,చదలవాడ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,షేక్ రహంతుల్లా, పేట చంద్రారెడ్డి,పేర్నాటి రాహుల్, మెస్ భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# రెండు పోలియో చుక్కలతో అంగ వైకల్యానికి చెక్ పెడదాం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 21.: రెండు పోలియో చుక్కలు మన బిడ్డకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయి ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించండి.మళ్ళీ వేయిద్దాంలే .గతంలో వేయించాం కదా..అన్న చిన్న నిర్లక్ష్యం వద్దు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.పోలియో సోకితే పిల్లలు జీవితాంతం అంగవైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పోలియో దినోత్సవం సందర్భంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రెండు పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయన్నారు. ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. మీ మీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంతో పాటు ఇరుగు పొరుగున ఉన్న ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని సూచించారు. మళ్ళీ వేయిద్దాంలే ..గతంలో వేయించాం కదా.నిర్లక్ష్యం చిన్నారుల పాలిట శాపం కాకూడదన్నారు. రెండు పోలియో చుక్కలతో వైకల్యానికి శాశ్వత చెక్ పెట్టాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి మండల అధ్యక్షుడు బెజవాడ జగదీష్ కె.వి శేషయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు



## కళ్లెదుటే.. అయినా కనిపించదు



పుంగనూరు, న్యూస్‌టుడే: మొన్న కౌండిన్య కాలువలో బంకులు ఏర్పాటు చేసుకున్నారు.. ఇప్పుడు చౌడేపల్లె, మదనపల్లె రోడ్డులో రాయల చెరువు కాలువను పూడ్చుతున్నారు. దశాబ్దాలుగా ఈ కాలువల్లో పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు, మొక్కల పెంపకం పేరుతో రూ.కోట్లు వెచ్చించారు. ఏ పని చేపట్టినా అధికారులు కాలువల సరిహద్దులు గుర్తించకుండా పనులు చేయడంతో అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పుంగనూరు పరిధిలోని రాయలచెరువు, సుబ్బమ్మ చెరువు, పుంగమ్మ చెరువు, మేలుపట్ల చెరువు, కౌండిన్య, రాయలచెరువు కాలువలు ఉన్నాయి. రోజురోజుకు పట్టణం విస్తరించడంతో ఆక్రమణదారులు కాలువలపై కన్నేశారు. ముఖ్యంగా పట్టణ పైభాగంలోని రాయలచెరువు కింద ఆయకట్టు భూములను వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగిస్తుండటంతో నీటి అవసరం తగ్గి క్రమంగా కాలువలు పూడిపోతున్నాయి. ఇదే అదనుగా అక్రమార్కులు కాలువలను ఆక్రమించేస్తున్నారు దృష్టిసారించకపోతే అంతే.పట్టణ నడిబొడ్డున సాగే రాయలచెరువు, కౌండిన్య కాలువల లైనింగ్ పనులు చేపడితే ఆక్రమణలు వెలుగు చూస్తాయి. ఇటీవల వరదల సమయంలో బీడీ కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరింది. మేలుపట్ల చెరువు మొరవ కాలువ దస్త్రాలను పరిశీలిస్తే ఆక్రమణల్లో వాస్తవికత అర్థమవుతుంది. ఈ విషయమై జలవనరుల శాఖ డీఈఈ బాబూ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా.. కాలువల ఆక్రమణల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని... పురపాలక, రెవెన్యూ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆసుపత్రిలో.. అభ్యంతరాలెన్నో!



కావలి, : పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణలో చోటు చేసుకుంటున్న లోపాలను ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) బృందం తన నివేదికలో స్పష్టం చేసింది. ఆయా వివరాలను జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్‌కు పంపించారు. ఆ ప్రకారం.. రూ. 1.25 కోట్ల విలువైన వేయి ఎల్పీఎం సామర్థ్యం గల పీఎస్ఏ ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్‌ను మూడేళ్ల వారంటీతో 2021 డిసెంబరు 11న ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది పనిచేయలేదని, ఎలాంటి సర్వీసు నిర్వహణ చేయలేదని తేలింది. ఆడిట్ బృందం పర్యటించిన సందర్భంలోనూ ఈ వివరాలు సమర్పించలేదని తెలిసిందిబయోవ్యర్థ నిర్వహణ లోపాలనెల్లూరులోని ఓ బయో కెమికల్స్ సంస్థతో ప్రమాదకర వ్యర్థాల తరలింపునకు ఒప్పందం కుదుర్చుకున్నా.. అది సజావుగా అమలు కావడం లేదని, వ్యర్థాల వర్గీకరణ జరగడం లేదని తేలింది. మానవ అవశేషాలు, ప్రమాదకర వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేస్తున్నట్లు ఆడిట్ బృందం నిర్ధారించింది. ఆడిట్ నివేదిక.. అందులో వెల్లడైన అంశాలపై డీసీహెచ్ పరిమళను వివరణ కోరగా.. ఆడిట్ బృందం వచ్చి పరిశీలించి వెళ్లింది. ఏజీ, ఆడిట్‌కు సమాధానం ఇస్తాం. ఆడిట్ నివేదికలనేవి చాలా గోప్యం. వాటి వివరాలు చెప్పలేమన్నారు. అద్దెల్లో మతలబఆసుపత్రి ప్రాంగణంలోని 14 వాణిజ్య దుకాణాల నుంచి రూ. 64.80 లక్షలు అద్దె రూపంలో వసూలు చేసినా.. ప్రభుత్వ ఖజానాకు జమ చేయలేదు. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ(హెచ్‌డీఎస్) ఖాతాకు మళ్లించి.. రూ. 43.15 లక్షలు ఖర్చు చేశారు. హెచ్‌డీఎస్ వార్షిక బడ్జెట్ పరిమితి రూ. 5 లక్షలే కాగా.. దాన్ని నుంచి ఎక్కువగా నిధులు వ్యయం చేయడాన్ని తప్పుబట్టారు. పాత భవన మరమ్మతుల పేరుతో రూ. 16 లక్షల అంచనాలు వేసి.. ఏపీఎంఎస్ఐడీసీ అనుమతులు లేకుండానే పనులు చేపట్టారు. పైగా వాటిని రూ. లక్ష నుంచి రూ. 3 లక్షల మేర విభజించి.. నిర్వహించారు. దీన్ని ఆర్థిక నియమావళికి విరుద్ధ చర్యగా ఆడిట్ నివేదిక స్పష్టం చేశారహెచ్‌డీఎస్ వివరాలు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు, మినిట్స్ పుస్తకాలు, పురోగతి వార్షిక నివేదికలు, నిధుల వినియోగం తదితరాలను ఆడిట్ బృందానికి సమర్పించలేదని తెలిసింది. బ్యాంక్ ఖాతాల నిర్వహణ, ఫార్మసీ విభాగం పర్యవేక్షణపైనా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

## కళ్లెదుటే.. అయినా కనిపించదు



పుంగనూరు, : మొన్న కౌండిన్య కాలువలో బంకులు ఏర్పాటు చేసుకున్నారు.. ఇప్పుడు చౌడేపల్లె, మదనపల్లె రోడ్డులో రాయల చెరువు కాలువను పూడ్చుతున్నారు. దశాబ్దాలుగా ఈ కాలువల్లో పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు, మొక్కల పెంపకం పేరుతో రూ.కోట్లు వెచ్చించారు. ఏ పని చేపట్టినా అధికారులు కాలువల సరిహద్దులు గుర్తించకుండా పనులు చేయడంతో అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పుంగనూరు పరిధిలోని రాయలచెరువు, సుబ్బమ్మ చెరువు, పుంగమ్మ చెరువు, మేలుపట్ల చెరువు, కౌండిన్య, రాయలచెరువు కాలువలు ఉన్నాయి. రోజురోజుకు పట్టణం విస్తరించడంతో ఆక్రమణదారులు కాలువలపై కన్నేశారు. ముఖ్యంగా పట్టణ పైభాగంలోని రాయలచెరువు కింద ఆయకట్టు భూములను వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగిస్తుండటంతో నీటి అవసరం తగ్గి క్రమంగా కాలువలు పూడిపోతున్నాయి. ఇదే అదనుగా అక్రమార్కులు కాలువలను ఆక్రమించేస్తున్నారుదృష్టిసారించకపోతే అంతే..పట్టణ నడిబొడ్డున సాగే రాయలచెరువు, కౌండిన్య కాలువల లైనింగ్ పనులు చేపడితే ఆక్రమణలు వెలుగు చూస్తాయి. ఇటీవల వరదల సమయంలో బీడీ కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరింది. మేలుపట్ల చెరువు మొరవ కాలువ దస్త్రాలను పరిశీలిస్తే ఆక్రమణల్లో వాస్తవికత అర్థమవుతుంది. ఈ విషయమై జలవనరుల శాఖ డీఈఈ బాబూ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా.. కాలువల ఆక్రమణల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని... పురపాలక, రెవెన్యూ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.

## తుడాను వదలరు.. కదలరు

తిరుపతి(నగరపాలిక),: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా)లో కొందరు అధికారులు, ఉద్యోగులు పట్టువదలని విక్రమార్కుల్లా తిష్ఠ వేశారు. పట్టణాభివృద్ధి సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లు వర్తించదన్న న్యాయస్థానాల తీర్పులను సైతం ఖాతరు చేయడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పట్టణాభివృద్ధి సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు 60 ఏళ్లకు ఉద్యోగ విరమణ చేస్తుండగా.. తుడాలో అధికారులు, ఉద్యోగులు ససేమిరా అంటున్నారు. వీరూ 60 ఏళ్లకు ఉద్యోగ విరమణ పొందాలని న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏం జరిగిం దంటే. .2022 జనవరి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచారు. నిబంధనల ప్రకారం అర్హుల జాబితాలో తుడా ఉద్యోగులు లేకపోవడంతో అప్పట్లో వైకాపా ప్రభుత్వం తుడా ఉద్యోగులకు 62 ఏళ్ల ఉద్యోగ విరమణకు. ఈ తీర్మానం ఆధారంగా 22 మంది ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి కొనసాగింపు ఉత్తర్వులు పొందారు. వారిలో ప్రస్తుతం 10 మంది ఇంకా 62 ఏళ్ల ఉద్యోగ విరమణ న్యాయస్థానం ఉత్తర్వులతో కొనసాగుతున్నారు. తుడా ఉద్యోగులకు ఈ నిబంధన వర్తించదని 2025 నవంబరులో న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అప్పట్లో ఆ ఉత్తర్వులు అమలు చేయకపోవడంతో తీర్పుపై స్టేటస్‌కో వచ్చింది. ఈనెల 8న పాత తీర్పునే సమర్థిస్తూ హైకోర్టు స్టేటస్‌కో ఎత్తివేసింది. తీర్పు వచ్చి 12 రోజులవుతున్నా అమలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

### తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు

# పనబాక లక్ష్మిని సన్మానించిన పేట టిడిపి నేతలు

నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 21:తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు గా నియమితులైన పనబాక లక్ష్మీ ని నాయుడుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలుగా నియమితులైన పనబాక లక్ష్మి ఆదివారం రేణిగుంట విమానాశ్రయంకు వచ్చిన సందర్భంగా నాయుడుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కందల కృష్ణారెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, నాయుడుపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బిరదవాడ నారాయణ ఆళ్ళ రాజారెడ్డి, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లాం రవి కుమార్, తెలుగు యువత నాయకులు మిడత



సూరిబాబు,రెహమాన్,ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు,షేక్ సిరాజ్,షేక్ ఖలీల్,నైనప్పగారి భానుతేజ,షేక్ సులేమాన్,పటాన్ సమీఉలాఖాన్, షేక్ కరిముల్లా,జయప్రకాష్,చరణ్ , తుపాకుల చెంగయ్య తదితరులు పనభాక లక్ష్మి కి శాలవాలు కప్పి, పూలమాలలు వేసి, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏర్పేడు లో ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ ,21 :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు మేరకు... ఏర్పేడు లో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వైఎస్సార్ పార్టీ మండల ఇంచార్జి గున్నేరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జగనన్న చిత్రంతో కూడిన కేకును కత్తిరించి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు బత్తిశెట్టి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నల్లపాలెం శివయ్య, మాజీ ఎంపీపీ జమళ్ళ శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ తాళ్లపాక నాగార్జున రెడ్డి, జనార్దన్ రెడ్డి, మునికృష్ణ రెడ్డి, సర్పంచులు మునిరామయ్య, నారాయణ, రాజేశ్వరమ్మ, సురేఖ, ప్రభాకర్ రెడ్డి, చెన్నంపల్లి రమేష్ ,మాధవ మాల కరీముల్లా, లోకనాధ రెడ్డి,రాజారెడ్డి,మునిరత్నం రెడ్డి, ఎల్లయ్య, రాంబత్తెయ్య,గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ భరత్, జల్లి చెంచుబాబు, జల్లి ప్రసాద్, అక్కుపల్లి మధు, నల్లసాంబయ్య,నల్లపాలెం పవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.డి. విల్సన్ ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే.

కావలి : పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్-21కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి %-% నారాయణ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి. విల్సన్ (శరత్ చంద్ర) ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కి బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగు, సంస్కృత భాషల అభివృద్ధికి అకాడమీ చేస్తున్న సేవలుఅభినందనీయమని పేర్కొన్నారు. విల్సన్ నాయకత్వంలో అకాడమీ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,ప్రజాప్రతినిధులు, మేధావులు, అభిమానులు తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.



# సర్వే ఎంప్లాయిస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నీరుపాక. సూర్యనారాయణ



పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 21:మండల రెవెన్యూ కార్యాలయంలో కానూరు విలేజ్ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న నీరుపాక. సూర్యనారాయణ ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయీస్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఆదివారం తిరుపతి లో జరిగిన ఎన్నికలలో ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో పెళ్లకూరు మండల సర్వేరు ని జిల్లా ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తో పాటు పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ సూర్యనారాయణకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన సూర్య నారాయణ సర్వే ఉద్యోగుల సంఘం కోసం అభివృద్ధి కోసం శ్రమించి కృషి చేస్తానని తెలిపారు.సంఘ శ్రేయస్సు కోసం సమస్యల పరిష్కార దిశ గా పని చేస్తా అని తెలియజేశారు.

## సాహిత్యాన్ని శ్రద్ధగా అధ్యయనం చేసే రచయిత పలమనేరు బాలాజి




పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 21,రెండున్నర దశబ్దాల పలమనేరు బాలాజి సాహిత్య కృషే సాహిత్యమే సత్యాన్వేషణ పుస్తకం అని వక్తలు అన్నారు.ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న జాతీయ పుస్తక ప్రదర్శనలో పల మనేరు బాలాజీ వ్యాస సంపుటి సాహిత్యమే సత్యాన్వేషణ పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త కాత్యాయని విద్మహే ఆవిష్కరించారు.సుప్రసిద్ధ సాహితీవేత్తలు ఎన్ వేణుగోపాల్,ఎ.కె. ప్రభాకర్, s.ఏ.ముని సురేష్ పిళ్లై,జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, పుస్తకాన్ని సమీక్షించారు.నేటి సాహిత్యానికి ఈ పుస్తకం అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి విలువైన వ్యాసాలను ఇంకా బాలాజీ కొనసాగించాలని రచయితలు అన్నారు. కథావరణం, కవితావరణం పేరిట బాలాజీ రాసిన వ్యాసాలకు సాహిత్య రంగంలో చాలా విలువ గుర్తింపు ఉన్నాయని అన్నారు.ప్రముఖ రచయితలు కవులుజూపాక సుభద్ర, కృపాకర్ పొనుగోటి, రోహిణి వంజారి,కథా రమణమూర్తి, తాయమ్మ కరుణ,రాంకి, జ్వలిత,గండికోట వారిజ,డాక్టర్ కె.బి. పవిత్ర భార్గవ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రెండున్నర దశాబ్దాల కాలంలో బాలాజి రాసిన 500 వ్యాసాల నుండి ఎంపిక చేసిన యాభై వ్యాసాలతో వందలాది మంది రచయితలు, పుస్తకాలు,సాహిత్య సందర్భాల గురించిన ఎన్నో విషయాలను ఈఒక పుస్తకం చదవడం ద్వారా పాఠకులు తెలుసుకుంటారన్నారుఈ పుస్తకంలో సాహిత్య సామాజిక చరిత్రతో సహా కథా కవిత్వం నవల విమర్శకు సంబంధించిన అనేక ముఖ్యమైన విలువైన వ్యాసాలు పాఠకులకు అందుతాయని వక్తలు తెలిపారు.

## ఘనంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 21,:పట్టణంలో అత్యంత ఘనంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆదివారం మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర వెంకటేగౌడ కేక్ కట్ చేసి నాయకులకు,కార్యకర్తలకు పంచి పెట్టారు. తదుపరి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా ఆయన అందించిన పాలన,దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందని,అధికారం ప్రజలపై ఆధిపత్యం చెలాయించడానికి కాదు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి అన్న భావనతో వైయస్ జగన్ ఐదేళ్ల పాలన సాగిందని,జగనన్న పాలనలో అమలైన నవరత్న పథకాలు రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసాగా నిలిచాయన్నారు.రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, అమ్మ ఒడి ద్వారా తల్లుల చేతుల్లోకి పిల్లల చదువుల బాధ్యత, వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం ఇవన్నీ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు హేమంత్ కుమార్ రెడ్డి, మండీసుధా,చెంగారెడ్డి, మురళీకృష్ణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## గంగవరంలో విజయవంతంగా పల్స్ పోలియో నిర్వహణ



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 21,:గంగవరం మండలం లోని మేలుమాయి పల్స్ పోలియో కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుధారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3524 మంది పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.మండల ప్రధాన వైద్యులు డాక్టర్ శ్రీనివాసులు,జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి మరియు నియోజకవర్గ ఇన్చార్జి అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీచేసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పత్తికొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాలకు జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి వెంకటప్రసాద్, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.పత్తికొండ పరిధిలో 2352గాను 2215మందికి వేశారని వైద్యులు మల్లికార్జున రెడ్డి అన్నారు. కార్యక్రమాల్లో వైద్యులు సర్తాజ్, లహరి,గంగవరం హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీలంక శరణార్థులకు సీనియర్ సిటిజన్ షిప్ ఉందో లేదో తేల్చండి!

పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 21,

గంగవరం మండల కేంద్రంలోని శ్రీలంక శరణార్థులకు భారత్ సీనియర్ సిటిజన్ షిప్ ఉందో లేదో ప్రభుత్వ అధికారులు స్పందించి నిగ్గు తేల్చాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్రఅధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది,చింతమాకుల పుణ్యమూర్తి డిమాండ్ చేశారు.గత పది రోజుల నుండి గంగవరం మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన స్థలం వివాద విషయంపై సోషల్ మీడియాలో తెలుసుకున్న వెంటనే ఆయన ఆదివారం మండలంలో ఉన్న అంబేద్కర్ భవనం వద్దకు స్థానిక నాయకులతో చేరుకొని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983,84వ సంవత్సరంలో శ్రీలంక దేశంలో సివిల్ వార్ జరిగినప్పుడు అక్కడి నుండి కొంత మంది భారతదేశానికి శరణార్థులుగా వచ్చారని అప్పట్లో భారత ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ శరణార్థులను కాపాడాలనే ఉద్దేశంతో ఇంటి స్థలాలు ఉపాధి కల్పన మౌలిక వసతులను కల్పించారని అందులో భాగమే గంగవరం మండల పరిధిలో కొంతమందికి రక్షణ



కల్పించారని గుర్తు చేశారు.ఇక్కడ ఉన్న శరణార్థులు ప్రస్తుతం శ్రీలంకలో వివాహం చేసుకొని ఇక్కడ నివాసముంటున్నారని కొత్తగా చొరబడుతున్న వ్యక్తులు వీసాలు తీసుకున్నారో లేదో ఇంటలిజెన్స్‌కి తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి శ్రీలంకు పారిపోతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. శరణార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన స్థలాన్ని బహిరంగంగా ఆక్రమిస్తుంటే ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ఘాటుగా విమర్శించారు. ఏ కులము తెలియని శరణార్థులు స్థానికంగా ఉన్న దళితులపై దాడి చేస్తూ అవమానిస్తుంటే అలాంటివారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయొచ్చని అధికారులకు సూచించారు. అంబేద్కర్ భవనానికి సంబంధించిన రికార్డులు తమ వద్ద లేవని రెవిన్యూ, డెవలప్మెంట్, పంచాయతీరాజ్ అధికారులు చేతులు దులుపుకోవడం చూస్తుంటే దళితుల విషయంలో అధికారులకు ఎటువంటి అభిప్రాయం ఉందో దీన్నిబట్టి తెలుస్తుందన్నారు.ఈ విషయం పైన సంబంధిత అధికారులు స్పందించి అంబేద్కర్ భావన స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించాలని, దౌర్జన్యానికి వస్తున్న శరణార్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఇందులో ప్రహ్లాద,డి.వి. మునిరత్నం, ఆర్.రెడ్డప్ప,ఎం. శ్రీనివాసులు,టి.రవి, ఓబుల్ రాజు,రెడ్డి ప్రసాద్,ఎస్సీ.ఎస్టీ.బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

# గిరిజనుల శ్రేయస్సే లక్ష్యంగా సోమిరెడ్డి అడుగులు.

### దాతలతోనూ గిరిజన కాలనీల్లో సేవా కార్యక్రమాలు.

నెల్లూరు :పెన్ పవర్- డిసెంబర్ 21సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచన మేరకు గోమతి స్కూలు వ్యవస్థాపకురాలు గోమతి అరుణ ఆధ్వర్యంలో వెంకటాచలం మండలం కసుమూరు తిప్పమీద గిరిజన కాలనీ, కురిచెర్లపాడు గిరిజన కాలనీల్లో 200 మందికి చీరతో పాటు భోజనం తినే ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోమతి అరుణ, సోమిరెడ్డి మనుమడు రణదేవ్ రెడ్డి, చవటపాళెం పీఏసీఎస్ అధ్యక్షులు రావూరు రాధా కృష్ణమనాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన కుటుంబాల అభ్యున్నతి కోసం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారు అన్నారు. ఎక్కడికైనా వెళుతున్నప్పుడు దారిలో గిరిజన బిడ్డలు కనిపిస్తే సోమిరెడ్డి కారు ఆగడం ఖాయం..వారి గురించి తెలుసుకుని ఏదో ఒక చిరుసాయం చేయడం ఆయనకు అలవాటుగా మారిపోయింది అన్నారు.నిరుపేదలైన గిరిజనుల కోసం తన వంతు సేవ చేయడమే గాక గోమతి అరుణ లాంటి వారితోనూ సేవా కార్యక్రమాలు చేయిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుంది అని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా గిరిజనుల సమస్యలను



తెలుసుకోవడానికి సర్వేపల్లిలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు అని 3 వేల మందికి పైగా గిరిజనులు ఆధార్ కార్డులు కూడా పొందకపోవడం గుర్తించి వారికి జారీ అయ్యేలా చేశారు అన్నారు. సమాజంలో అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు చేపట్టారు అని సీఎస్ఆర్ నిధులను కూడా ప్రధానంగా గిరిజనుల కోసం ఖర్చుపెట్టిస్తున్న ఘనత కూడా చంద్రమోహన్ రెడ్డిదే అన్నారు. 11 గిరిజన కాలనీల స్థితిగతులను మార్చుచేసేందుకు వాటిని పామాయిల్ కంపెనీలకు దత్తత ఇప్పించారు అనిఅదానీ ఫౌండేషన్, కంపెనీల సహకారంతోనూ గిరిజనుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 21.:బుచ్చిరెడ్డిపాలెం వవ్వేరు యు పి హెచ్ సి. డాక్టర్ మనోజ్ సూపర్వైజర్ మేడం కే పద్మా. వైద్యశాల ఆధ్వర్యంలో మార్నింగ్ 6 నుంచి సచివాలయం పెద్దూరు బుచ్చిరెడ్డిపాలెం 1 సచివాలయం కింద 4 పల్స్ పోలియో బూతులు దాంట్లో 17 వార్డ్ ఎం పి యు పి ఎస్ పోలబాయి బడి . ఓల్డ్ కాశీ పాలెం బుచ్చి బీసీ స్కూలు. గోపాలయ్య కృష్ణయ్య స్కూలు. ఈ కార్యక్రమంలో అనగా 21 నుంచి 23,24 ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి. అంగన్వాడీ టీచర్లు. ఆశా వర్కర్లు. ఏ ఎన్ ఎం పద్మ. తదితరులు పాల్గొన్నారు

### ఆర్డిఓ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి



శ్రీకాళహస్తి, పెన్ పవర్ , డిసెంబర్ 21:శ్రీకాళహస్తి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని డిసెంబర్ 15వ తేదీ పార్లమెంటులో రద్దు చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, దీనివలన ఉపాధి హామీ కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఉపాధి హామీ ఎత్తివేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు చేస్తుందని, గ్రామీణ వ్యవసాయ కూలీల కోసం 2005 లో ఎర్రజెండా పార్టీలు పోరాట ఫలితంగా సాధించుకున్న చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం శివ కుమార్ కోరారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు ఈ పథకం కోట్ల మంది నిరుపేదలు అన్నగారిన అన్న గారిన వర్గాలకు జీవనాధారంగా మారిందన్నారు గ్రామీణ ప్రాంతాలలో కూలీలు వలస నివారణ తగ్గిందనే అలాంటి పథకాన్ని మార్పు చేస్తే ఉధృత పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కూలీలు యువకులు మహిళలు నిరుద్యోగ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

# రెండు చుక్కలు జీవితానికి రక్షణ.

### జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల.

నెల్లూరు :పెన్ పవర్ -డిసెంబర్ 21:నేటి నుంచి పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో నెల్లూరు సిటీ 16 డివిజన్ గుర్రాల మడుగు సంఘం వద్ద జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి సతీమణి డైరెక్టర్ విజయలక్ష్మి పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారికంగా దేశం పోలియో రహితంగా ఉన్నప్పటికీ తిరిగి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ ఆధ్వర్యంలో సూచించబడింది అనిజాతీయ టీకాల దినోత్సవ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 76,000 బృందాలుగా ఈ రోజు టీకాలు వేయడం ప్రారంభించి రేపు, ఎల్లుండి , ఇళ్లను పరిశీలించి టీకా వేసిన ఇంటికి పి గుర్తును గుర్తు వేసి వేయని ఇళ్ళ కి ? గుర్తు వేసి ఇంటింటా ప్రచారం చేయనున్నారు అన్నారు.పోలియో మహమ్మారి ఒకసారి వస్తే పోదు, అత్యంత ప్రమాదకరమైనది అపోహలు మాని ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేసి పిల్లల్ని, సమాజాన్ని కాపాడవలసిన బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నేటినుంచి ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




ఆధ్వర్యంలో దాదాపు 54 లక్షల మందికి పోలియో చుక్కలు వేసే విధంగా అన్ని జిల్లాలకు దాదాపు 61 లక్షల డోసులు పంపించబడ్డాయి దాదాపు 38,000 పై చిలకు బూతులు ఏర్పాటు చేసారు అన్నారు. ఐదు సంవత్సరాలలోపు ప్రతిబిడ్డకి పోలియో చుక్కలు పడేవిధంగా సామాజిక బాధ్యతను తీసుకొని ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హెల్త్ వర్కర్లు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు

### పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.



కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్-21:పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం కావలి ముసునూరు 15వ వార్డు జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆర్డిఓ వంశీకృష్ణ, వైద్య అధికారులు, వార్డు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, వార్డు నాయకులు తదితరులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం అందరి బాధ్యత

- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 21:పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం మన అందరి బాధ్యత అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సూళ్లూరుపేట పట్టణంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎ వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం కోటపోలూరు గ్రామంలో నిర్వహించిన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించా లన్నారు. వైద్య వృత్తి నుండి వచ్చిన వ్యక్తిగా ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం తన బాధ్యతగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆర్ డి. విల్సన్‌కి ఘన సన్మానం.

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 21:రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమి చైర్మన్ ఆర్ డి. విల్సన్ ను ఆదివారం పట్టణంలోని డిఎంఆర్ కళ్యాణమండపంలోస్వచ్ఛంద సంస్థలఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి స్వచ్ఛంద సంస్థల, ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు ఎస్.కె. ఖాదర్ బాష మాట్లాడుతూ సౌమ్యులు విద్యావేత్త, సాహితీవేత్త, సుపరిచితులు రాష్ట్ర తెలుగు,సంస్కృత, అకాడమి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా కావలి కీ విచ్చేయు శుభ సందర్భముగా విల్సన్ ని ఘనంగా సత్కరించి హర్ష ధ్వనులమధ్య అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. కావలి వాస్తవ్యులుగ, ఉన్నత విద్యను అభ్యశించి ఎదిగి, వదిగి, చిరునవ్వుతో, ఏపదవిలో ఉన్న,రాణిస్తు, అందరి మన్ననలు, ప్రేమాభిమానములు, పొందుతు కావలి కి మంచి గుర్తింపు తెస్తున్నారని,రాబోవు రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ రావు, రాయపాటి దిలీప్ కుమార్ మొఘల్ సలీం బేగ్, మొఘల్ శిరాజ్ అహమ్మద్ బేగ్. దామ మధుసూదన్ రావు, తోట.



వెంకటేశ్వర్లు,పొన్నగంటి మాధవి, శారద, నాగమణి, మాలకొండారెడ్డి, రమణయ్య, ఘనిబాష, కిరణ్ కుమార్, నందిపాటి రమేష్, అజిత్ బాబు,సాయి, ప్రసాద్, ఘంటసాల రామచంద్రయ్య, మస్తానయ్య,. ప్రభాకర్, మహబూబ్ బాష,, మురళి కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కోవూరు పెన్ పవర్ డిసెంబర్ 21కోవూరు మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు 53 కేజీల కేక్ ను కట్ చేసి ఘనంగా నిర్వ హించా రఅనంతరం నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకర్తలకు నా యకులకు విశిష్ట సేవలు అందించిన లీగల్ సభ్యులకు ఘనంగా సన్మానించారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రీజర్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మాజీ మంత్రివర్యులు శ్రీ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారి సొంత నిధులతో రెండు గ్రీజర్స్ ను ప్రభుత్వ ఆసుపత్రికి అందజేసినారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేసినారపై కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సమీకృత పాఠశాలలు.. కావాలి ప్రగతికి ప్రతీకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన. రాష్ట్రంలో దాదాపు ముప్పై సమీకృత పాఠశాలల నిర్మాణానికై మంత్రులు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గ్ గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సమీకృత పాఠశాలల నిర్మాణం పూర్తి అయితే విద్యారంగంలో తెలంగాణ ఒక గొప్ప మైలు రాయిని దాటినట్టే.. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఇంటిలెక్చువల్ స్కూల్స్ కావాలి. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి భావి భారత యువతకు బంగారు భవిష్యత్‌ను ఇవ్వాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే మన దేశం గణనీయమైన ప్రగతి సాధించలేదనే చెప్పాలి. మనకన్నా చిన్న దేశాలైన ఫిన్లాండ్, దక్షిణ కొరియా, జపాన్, డెన్మార్క్ అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయి. అక్కడ అందరికీ సమాన అవకాశాలున్నాయి. మన దేశంలో ప్రభుత్వ పాఠశాలలు ఉనికిలోకి వచ్చాక ప్రభుత్వాలు విద్య అందరికీ అందుబాటులో తేవాలనే సంకల్పంతో గిరిజన, ఎస్సీ, ఎస్టీ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు స్థాపించారు. ఈ విధమైన వర్గీకరణతో పాఠశాలలు నిర్మించడం వల్ల మంచి కన్నా చెడే జరిగింది అని చెప్పవచ్చు. భారత దేశం కేవలం వివిధ రాష్ట్రాలుగానే కాకుండా ప్రజలు కుల, మతాలు ప్రాతిపదికగా విభజించబడింది. ప్రభుత్వాలు కుల మతాలకు అతీతంగా వ్యవహరించాల్సింది పోయి కుల మతాలను ప్రోత్సహిస్తూ పోషిస్తున్నాయి. తద్వారా కుల మత వ్యవస్థ మరింత వేళ్ళూనుకుంటుంది. విద్యార్థి దశలోనే వారి లేత మనస్సులో ఒక విధమైన వివక్ష, వేర్పాటువాదం బీజం వేస్తుంది. బీద, ధనిక అనే భావం ఏర్పడుతుంది. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. అయితే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు సమాన అవకాశాలు ఉంటాయి అని చెప్పారు. కానీ ఆ పాఠశాలల్లో అందరికీ సమాన హక్కులు అవకాశాలు ఉండాలి. అగ్ర వర్ణ (%ఖీ%) లేదా ఇతర కులాలకు (%%)కూడా అంతే అవకాశం కల్పించాలి. విద్యను అభ్యసించడానికి బీదరికం, కులం అడ్డుగోడలు కారాదు. ఇప్పుడున్న %, , దీ% ల హాస్టళ్లు, పాఠశాలలు క్రమేపి పేర్లు మార్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌గా మార్చి అందరికీ సమాన స్థాయిలో అవకాశాలు కల్పించాలి. కులం, మతం, బీదరికం, ధనికం అనే వివక్షలేని విద్యను అందించాలి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో మాట్లాడుతూ ఎలాంటి కుల మత భేదాలు, విబేధాలు, తారతమ్యాలు లేని సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసే ఆధునిక పాఠశాలలు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అని వర్ణించారు. అదే కనుక నిజం కావాలంటే ఆయా స్కూళ్లను మరిన్ని స్థాపించాలి. ఇప్పుడున్న %, , దీ%, మైనారిటీ విద్యా సంస్థలను ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గా మార్చాలి. అడ్మిషన్ పక్రియలో కులం, మతం, ఆదాయం అనే కాలమ్స్ తీసివేయాలి. విద్యకు బడ్జెట్లో పెద్ద పీట వెయ్యాలి. ప్రతి విద్యార్థికి నాణ్యమైన ప్రపంచ స్థాయి విద్యను అందించాలి. ఆధునికమైన, నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తే ప్రైవేటు విద్యా సంస్థలకు చరమ గీతం పాడవచ్చు. ప్రతి గ్రామ విద్యార్థికి అదే గ్రామంలో పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను అందించాలి. ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ జూనియర్ కళాశాలను స్థాపించాలి. అండర్ గ్రాడ్యుయేట్ విద్య విద్యార్థి అభిరుచి మేరకు నేర్చుకునే సౌలభ్యం కల్పించాలి పట్టణాలలో, నగరాలలో జూనియర్ కళాశాల స్థాయి విద్య వరకు తమకి సమీపంలోనే అందే ఏర్పాటు చెయ్యాలి. చదువులకోసం సుదూర ప్రయాణాలు చేయడం విలువైన సమయం వృథా చేయడమే అవుతుంది. విద్య పై పెట్టుబడి భారంగా కాకుండా బాధ్యతగా భావించి భవ్య భారతాన్ని నిర్మించడానికి సోపానంగా ప్రభుత్వాలు భావించాలి.

ఈ డిజిటల్ యుగంలో ఏ ఒక్కరూ విద్యకు దూరం కావద్దు. ప్రపంచంలో 20% జనాభా ఉన్న భారత్ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళు అయినా విద్యలో సర్వతోముఖాభివృది సాధించకపోవడం ప్రపంచ స్థాయి విద్యాలయాలు లేకపోవడం, ఉన్నత విద్యకోసం జర్మనీ, కెనడా , బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల బాటపట్టడం ఎంతైనా విచారకరం. కేవలం విద్య అందివ్వడం, ఉపాధి అవకాశాలకోసం ప్రభుత్వాలపై ఆధారపడేట్లు కాకుండా ప్రతి విద్యార్థి స్వయం చోదక శక్తిగా ఎదిగే విధంగా విద్యా విధానాన్ని మార్చాలి. పాఠశాల స్థాయి నుండే పరిశ్రమలకు విద్యార్థులను అనుసంధానం చెయ్యాలి. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యార్థి సమగ్ర అభివృద్ధికి దోహదపడాలి. విద్య, ఉపాధికోసం వలసలు పోయే పరిస్థితికి చెక్ పెట్టాలి.. విద్యను అభ్యసించడం అంటే కేవలం అక్షరాస్యులు కావడం కాదు. వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలి. శ్రమైక జీవన సౌందర్యానికి విద్యార్థులను తీర్చిదిద్దాలి. చిన్నప్పటి నుండే శ్రమించే తత్వాన్ని పాదుకొల్పాలి. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్.. ఇంటిలెక్చువల్ స్కూల్స్ కావాలి. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి భావి భారత యువతకు బంగారు భవిష్యత్ ను ఇవ్వాలి.

# పని వర్సెస్ జీతం... భారత్ లో పనివేళల గురించి దిగ్భ్రాంతికర నిజం!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో చిన్నప్పటి నుంచీ పిల్లలకు ఒక మాట చెబుతారు.. అదేమిటంటే.. కష్టపడి పనిచేస్తే ఫలితం బాగా ఉంటుంది అని. అయితే.. ప్రపంచంలోని మిగిలిన దేశాలతో పోలిస్తే ఈ నియమం లెక్క మారిపోతుంది. ప్రపంచ దేశాలలోని పని గంటలు, వేతనాలపై ఇటీవల వెలుగు చూసిన డేటా ఓ ఆశ్చర్యకరమైన వాస్తవాన్ని వెల్లడించింది. ఇందులో భాగంగా... ఈ ప్రపంచంలోనే భారతీయులు అత్యధిక గంటలు పనిచేస్తున్నారు కానీ.. అతి తక్కువ సంపాదిస్తున్నారు అని.అవును... ఈ ప్రపంచంలోని టాప్ దేశాల్లోని ఉద్యోగులతో పోలిస్తే భారతీయుడు ఎక్కువ గంటలు పని చేస్తున్నాడు.. అయితే అందుకు పూర్తి భిన్నంగా అందరికంటే అత్యంత తక్కువ సంపాదిస్తున్నాడు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘణాంకాలు భారతీయుడిని చూసి ప్రపంచం జాలి పడేలా ఉన్నాయని చెప్పినా అతిశయోక్తి కాదేమో అన్నట్లుగా ఉన్నాయని అంటున్నారు. ఈ విషయంలో అమెరికాకు భారత్ కు నక్కకూ నాగలోకానికీ ఉన్న తేడా ఉంది!

తాజా డేటా ప్రకారం... పని గంటల విషయంలో చైనా (48.5 గంటలు) మొదటి స్థానంలో ఉంటే.. 46.7 గంటలతో భారతదేశం రెండో స్థానంలో నిలిచింది. పశ్చిమ దేశాల ప్రజలతో పోలిస్తే ఈ దేశాల ప్రజలు ఆఫీసు లేదా ఫ్యాక్టరీలో గణనీయమైన ఎక్కువ సమయం గడుపుతున్నారు. అయితే దీనికి పూర్తి విరుద్ధంగా అమెరికాలో వారనికి సగటున 34.2 గంటలు మాత్రమే పనిచేస్తున్నారు. ఇది భారతీయుడి సగటు వారం పని గంటలకంటే 12.5 గంటలు తక్కువ.ఇక సంపాదన విషయానికొస్తే... అగ్రరాజ్యం అమెరికాలో ఉద్యోగి లేదా కార్మికుడు వారంలో అతి తక్కువ గంటలు (34.2 గంటలు) పనిచేస్తూ.. అత్యధికంగా నెలకు సుమారు రూ.5.6 లక్షలు సంపాదిస్తున్నాడు. దానికి పూర్తి విరుద్ధంగా అత్యధికంగా 46.7 గంటలు పనిచేస్తు.. పనిలో రెండో స్థానంలో ఉన్న భారతీయుడు నెలకు అత్యల్పంగా రూ.32,000 మాత్రమే సంపాదిస్తున్నాడు. ఈ గణాంకాలు అత్యంత షాకింగ్ గా ఉన్నాయనే చెప్పాలి!అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే... భారతదేశంలో రూ.32,000 అంటే అమెరికాలో కంటే చాలా ఎక్కువ. ఉదాహరణకు అమెరికాలో ఓ వ్యక్తి నెలకు ఇలా రూ.32,000 స్థాయిలో సంపాదించడం అంటే అది తీవ్ర పేదరికంగా పరిగణించబడుతుంది. అక్కడ అద్దెలు, ఆహారం సేవల ఖర్చులతో పోలిస్తే భారత్ లో ఖర్చులు చాలా తక్కువని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ డేటాతో ఓ విషయం స్పష్టం అవుతుంది.. అదేమిటంటే.. ఎక్కువ గంటలు ఎల్లప్పుడూ ఎక్కువ డబ్బుతో సమానం కాదు!

**ఈ సందర్భంగా దేశాల వారీగా వారానికి చేసే పని గంటలు, సంపాదన వివరాలు ఇప్పుడు చూద్దామ్...!**

అమెరికా - 34.2 గంటలు - రూ.5,60,520
స్విట్జర్లాండ్ - 42.0 గంటలు - రూ.5,45,490
జర్మనీ - 40.0 గంటలు - రూ.4,56,300
జపాన్ - 40.0 గంటలు - రూ.3,12,300
చైనా - 48.5 గంటలు - రూ.2,73,690
దక్షిణ కొరియా - 36.0 గంటలు - రూ.2,56,140
భారతదేశం - 46.7 గంటలు - రూ.32,000

# 'పార్టీ శాశ్వతం.. పార్టీ నిర్ణయమే శిరోధార్యం'.. లోకేష్ కీలక వ్యాఖ్యలు!




**హైదరాబాద్ పెన్ పవర్:** పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు (రీజనల్ కో ఆర్డినేటర్స్) తో తాజాగా విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా.. ఈ ఏడాదిన్నరలో టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు.అవును... కూటమి అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిన్నరలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక ఇవ్వాలని రీజనల్ కో ఆర్డినేటర్స్ కు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించారు. అందులో పనితీరు బాగాలేని వారిని పిలిపించి పార్టీ కౌన్సెలింగ్ ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా... పదవులకు అతీతంగా అందరికీ పార్టీనే సుప్రీం అని తెలిపారు.ఈ సందర్భంగా... సచివాలయం అద్దె ఇల్లు లాంటిది అయితే, పార్టీ సొంత ఇల్లు లాంటిదని చెప్పిన లోకేష్... అధికారంలో ఉన్నప్పుడే సచివాలయంలో ఉంటామని.. అధికారం ఉన్నా, లేకపోయినా పార్టీ శాశ్వతమని గుర్తు చేశారు. ఈ క్రమంలో.. ఎంత పెద్ద నాయకులకైనా పార్టీ నిర్ణయమే శిరోధార్యమని.. అందరూ పార్టీ లైన్ కి లోబడి పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు.పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్స్ తో సుమారు రెండున్నర గంటలపాటు భేటీ అఅయిన లోకేష్.. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య అనుసంధాన బాధ్యత సమన్వయకర్తలదేనని.. ఎమ్మెల్యేల పనితీరును పరిశీలించడం మొదలు, జిల్లా ఇన్ ఛార్జి మంత్రులతో కలసి సమీక్ష సమావేశాలు నిర్వహించడం వరకు సమన్వయకర్తలు క్రియాశీలంగా వ్యవహరించాలని తెలిపారు.ఇదే సమయంలో... గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్ లో ఉన్న పార్టీ పదవుల్ని ఈ నెలాఖరుకు భర్తీ చేయాలని సూచించిన ఆయన... దేవాలయ కమిటీలు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్ ల అధ్యక్షులు లాంటి పోస్టుల్లో నియామకాల్ని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఏపీపీఎస్సీ, బీసీ కార్పొరేషన్ లో పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు తీసుకోవాలని సూచించారు.ఏది ఏమైనా... లోకేష్ పరిపాలనకు, తన శాఖలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో పార్టీకీ అంతే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు లోకేష్ కు పరిపాలన, పార్టీ రెండు కళ్లుగా మారిన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే అటు పరిపాలనను, ఇటు పార్టీ పనులను బేరీజు వేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఇది అటు ప్రజలకు, ఇటు కార్యకర్తలకు కూడా శుభపరిణామం!

## అంతరిక్షంలో హాలిడేస్... భూమి-అంగారకుడి మధ్య కనెక్షన్ కట్ ఎందుకంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** భూమిపై ఉన్న మనిషి తదుపరి మజిలీ అంగారకుడిపైనే అనే చర్చ బలంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. పైగా మనిషి మనుగడకు అంగారక గ్రహమే సురక్షితమని.. 2026 చివరి నాటికి స్టార్ షిప్ రాకెట్ ఆ గ్రహానికి సిబ్బందిని పంపే అవకాశం 50% ఉందని చెబుతున్నారు ఎలాన్ మస్క్. ఆ సంగతి అలా ఉంటే.. ప్రస్తుతం అంగారక గ్రహానికి, భూమికి మధ్య ఒకరు అడ్డు వచ్చారు.. ఫలితంగా అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు అంతా చీకటే!అవును... అంగారక గ్రహంతో నాసా అన్ని రకాల సంబంధాలను కోల్పోనుంది. ఇందులో భాగంగా... ఆ గ్రహంపై ఉన్న అన్ని రోవర్లు, ఆర్బిటర్లు, ల్యాండర్లు కొన్ని వారాలపాటు రేడియో-సైలెంట్ గా మారిపోనున్నాయి. ఫలితంగా.. నీలి గ్రహం భూమి.. ఎర్ర గ్రహం అంగారకుడితో అన్ని సంబంధాలనూ కోల్పోతుంది. దీనికి కారణం... ఈ రెండు గ్రహాల మధ్య సూర్యుడు అడ్డుగా రావడమే. దీనినే సౌర సంయోగం (సోలార్ కన్జంక్షన్) అని అంటారు.వాస్తవానికి భూమి, అంగారక గ్రహాల మధ్య ఎల్లప్పుడూ నిరంతర దృశ్యమానత ఉండదు! ఈ క్రమంలో.. దాదాపు ప్రతీ రెండు భూ సంవత్సరాలకు ఒకసారి భూమికి, అంగారకుడి మధ్య సూర్యుడు వచ్చి, వాటి మధ్య దృశ్యాన్ని అడ్డుకుంటాడు. ఇలా ఈ రెండు గ్రహాల మధ్య సూర్యుడు అడ్డు వచ్చినప్పుడు.. ఇవి రెండు ఎదురెదురుగా ఒకదానికి ఒకటి కనిపించదు.. ఇదే సమయంలో సూర్యుని ప్రభావంతో ఈ రెండు గ్రహాల మధ్య సిగ్నల్స్ ఉండవు.ఫలితంగా భూమిపై ఉన్న గ్రౌండ్ కంట్రోల్ వ్యవస్థలు.. అంగారక గ్రహాన్ని చూడలేవు. ఇదే సాయంలో.. అంగారక గ్రహంపై ఉన్న ల్యాండర్లు, రోవర్లు, ఆర్బిటర్లు భూమినీ చూడలేవు. ఫలితంగా... ఎర్రగ్రహానికి, నీలి గ్రహానికి మధ్య చీకటితో పాటు సిగ్నల్స్ కు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో.. అంగారక గ్రహంపై అంతరిక్ష నౌకలు భూమికి సంకేతాలు పంపినప్పుడు.. సూర్యుని నుంచి వచ్చే చార్జ్ కణాలు రేడియో తరంగాలతో జోక్య చేసుకుంటాయి.. ఫలితంగా భూమికి చేరే డేటాలో అంతరాలు ఏర్పడాయి.ఇదే సమయంలో.. అంగారకుడి ఉన్న అంత్రరిక్ష నౌకకు భూమి నుంచి ఆదేశాలను పంపితే.. వాటినీ సూర్యుని చార్జ్ కణాలు వక్రీకరించి.. అంతరిక్ష నౌకను గందరగోళానికి గురిచేసి, వాటిని తీవ్ర ప్రమాదంలో పడేస్తాయి. సౌర సంయోగం వల్ల ఏర్పడిన ఈ తాత్కాలిక బ్లాక్ అవుట్ నేపథ్యంలో ఇంజినీర్లు అంగారక గ్రహంపై ఉన్న అంతరిక్ష నౌకకు ముందుగా ప్రోగ్రామ్ చేయబడిన సూచనలను పంపవలసి ఉంటుంది.

## ఆ కళ్లద్దాలతో గుడిలోకి వెళ్లి రికార్డు చేసిన సింగపూర్ వ్యక్తి అరెస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** కేరళలోని శ్రీ అనంత పద్మనాభస్వామి గుళ్లో ఒక విదేశీయుడి దుర్మార్గపు ఆలోచనకు అక్కడి భద్రతా సిబ్బంది బ్రేకులు వేశారు. అతని ప్రయత్నం ఫెయిల్ అయ్యేలా చేశారు. కెమేరా అమర్చిన స్మార్ట్ కళ్లద్దాలను ధరించి ఆలయంలోకి ప్రవేశించిన అతను.. ఆలయం లోపల ప్రాంతాన్ని రికార్డు చేసే పాడు పనికి తెర తీశారు. ఇతడి పాడు పనిని గుర్తించిన భద్రతా సిబ్బంది అతడ్ని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పజెప్పిన వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. శనివారం చోటు చేసుకున్న ఈ ఉదంతం కలకలాన్ని రేపింది. ఇంతకూ అతడెవరు? అతడిప్పుడు ఎక్కడ? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే.సింగపూర్ లోని నార్త్ షోర్ డ్రైవ్ ప్రాంతానికి చెందిన 49 ఏళ్ల తిరునీపనార్ ఇటీవల భారతదేశానికి వచ్చాడు. శ్రీలంక మూలాలు ఉన్న ఇతను.. కేరళలోని ప్రఖ్యాత శ్రీఅనంత పద్మనాభస్వామి టెంపుల్ లోకి వెళ్లాడు. గుళ్లోకి వెళ్లిన అతని ఉద్దేశం వేరు. గుడి లోపలి ప్రాంతాల్ని రికార్డు చేయాలన్న తప్పుడు ఉద్దేశంతో స్మార్ట్ కళ్లద్దాల్ని ధరించి టెంపుల్ లోకి ఎంట్రీ ఇచ్చాడు.ఆలయం లోపలకు ప్రవేశించిన తర్వాత తన పని మొదలు పెట్టాడు. ఆలయం ఉత్తరం ప్రాంతాన్ని.. తులాభారం మండపంతో పాటు ఇతర ప్రదేశాల్ని రికార్డు చేశాడు. అతడి కదలికలు అనుమానాస్పదంగా ఉండటం.. మిగిలిన భక్తుల మాదిరి అతడి తీరు లేకపోవటంతో అక్కడి భద్రతా సిబ్బంది అతడ్ని అనుమానించారు. వెంటనే.. అతడ్ని అడ్డుకొని.. అతడి కళ్లద్దాల్ని పరిశీలించారు.ఈ క్రమంలో అతను ఆలయం లోపలి కొన్ని ప్రాంతాల్ని రికార్డు చేసిన వైనాన్ని గుర్తించి.. అదుపులోకి తీసుకున్నారు. కళ్లద్దాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉదంతంపై కేసు నమోదు చేసిన పోలీసులు అతడికి నోటీసులు అందజేశారు.ఈ ఉదంతంపై దర్యాప్తు చేస్తున్నారు. సదరు విదేశీయుడ్ని ఈ రోజు (ఆదివారం) విచారణకు రావాలని ఆదేశించారు. అతను ఈ పని ఎందుకు చేశాడు? అతని బ్యాక్ గ్రౌండ్ వివరాలు ఈ రోజు విచారణ వేళ బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.

# ఫైనల్‌లో భారత్ ఓటమి.. అండర్-19 ఆసియా కప్ విజేతగా పాకిస్తాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్: అండర్-19 ఆసియా కప్ విజేతగా పాకిస్థాన్ నిలిచింది. టోర్నీ ఆసాంతం జైత్రయాత్ర సాగించిన భారత్ కీలకమైన చివరి పోరులో చేతులేత్తేసింది. దీంతో ఆదివారం (డిసెంబర్ 21) దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచులో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణించిన పాకిస్థాన్ 191 పరుగుల భారీ తేడాతో ఇండియాపై గెలుపొందింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. యువ బ్యాటర్ సమీర్ మిన్హాస్ (172) సెంచరీతో చెలరేగగా.. అహ్మద్ ఉస్సేన్ (57) హాఫ్ సెంచరీతో రాణించి జట్టుకు భారీ స్కోర్ అందించారు. భారత బౌలర్లలో దీపేష్ దేవేంద్రన్ 3 వికెట్లు పడగొట్టగా.. ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం 348 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా 26.2 ఓవర్లలో156 పరుగులకే ఆలౌట్ అయ్యింది. భారత యువ కెరటాలు వైభవ్ సూర్యవంశీ (22), అభిజ్ఞాన్ కుండు (13, కెప్టెన్ ఆయూష్ మాత్రే (2) సహా అందరూ విఫలం కావడంతో టీమిండియా కుర్రాళ్లకు ఓటమి తప్పలేదు. పాక్ బౌలర్లలో అలీ రజా 4 వికెట్లుతో ఇండియా పతనాన్ని శాసించగా.. మహ్మద్ సయ్యం, అబ్దుల్ సుభాన్, హుజైఫా అహ్సాన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో టోర్నీ మొత్తం విజయాలతో దూసుకెళ్లిన ఇండియా కుర్రాళ్లు చివరి అంకంలో ఓడి ఒట్టి చేతులోనే నిరాశగా ఇంటి ముఖం పట్టారు.

# అండర్-19 ఆసియా కప్ ఫైనల్... టీమిండియా ముందు కొండంత టార్గెట్

- దుబాయ్ వేదికగా అండర్-19 ఆసియా కప్ ఫైనల్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్
- 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగులు చేసిన పాక్
- 172 పరుగులతో భారీ సెంచరీ చేసిన పాక్ ఓపెనర్ సమీర్
- లక్ష్యఛేదనలో 59 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్ వేదికగా జరుగుతున్న అండర్-19 ఫైనల్ పోరులో భారత్ ముందు పాకిస్థాన్ కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్ లో భారత కుర్రాళ్ల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. అదే పెద్ద పొరపాటు అయింది. భారత బౌలర్లను చీల్చిచెండాడిన పాక్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. పాక్ ఓపెనర్ సమీర్ మిన్హాస్ 113 బంతుల్లో 172 పరుగులతో మాసివ్ ఇన్నింగ్స్ ఆడాడు. అతడి స్కోరులో 17 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. ఉస్మాన్ ఖాన్ 35, అహ్మద్ హుస్సేన్ 56 పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ 3, హెనిల్ పటేల్ 2, ఖిలన్ పటేల్ 2, కనిష్క్ చౌహాన్ 1 వికెట్ తీశారు. అనంతరం, 348 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలో దిగిన భారత్ 59 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ 10 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో చకచకా 26 పరుగులు చేసినా, అలీ రజా బౌలింగ్ లో అవుటయ్యాడు. అంతకుముందే, కెప్టెన్ ఆయుష్ మాత్రే (3) తొలి వికెట్ రూపంలో వెనుదిరిగాడు. వన్ డౌన్ లో వచ్చిన ఆరోన్ జార్జ్ 16, విహాన్ మల్హోత్రా 7 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. ప్రస్తుతం భారత్ స్కోరు 7 ఓవర్లలో 4 వికెట్లకు 59 పరుగులు. భారత్ ఇంకా 43 ఓవర్లలో 289 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 6 వికెట్లు మాత్రమే ఉన్నాయి.

# టీ20 జట్టు నుంచి తప్పించడంపై గిల్ కు ముందే చెప్పిన బోర్డు

- జట్టు ప్రకటనకు ముందే ఫోన్ కాల్ చేసినట్లు బీసీసీఐ వెల్లడి
- గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో చివరి రెండు మ్యాచ్ లకు గిల్ దూరం
- దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్న టీమిండియా కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వన్డే జట్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ కు టీ20 వరల్డ్ కప్ జట్టులో చోటుదక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ విషయంలో గిల్ తో తాము టచ్ లో ఉన్నామని, టీ20 జట్టు కూర్పుపై ముందే ఫోన్ చేసి చెప్పామని బీసీసీఐ పేర్కొంది. క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ఇటీవలి దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ లో చివరి రెండు మ్యాచ్ లకు గిల్ అందుబాటులో లేడు. పేలవమైన ప్రదర్శనకు తోడు గాయం కారణంగా గిల్ ను తుది జట్టు నుంచి తప్పించారు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ కోసం బీసీసీఐ శనివారం జట్టును ప్రకటించింది. అదే సమయంలో అహ్మదాబాద్ నుంచి గిల్ చండీగఢ్ కు బయలుదేరాడు. జట్టులో కూర్పు, సమతూకం కోసం గిల్ ను పక్కన పెడుతున్నట్లు బీసీసీఐ వర్గాలు ఆయనకు ఫోన్ లో సమాచారం అందించారు. ఆసియాకప్ సందర్భంగా టీ20 జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన గిల్.. 15 మ్యాచ్ లు ఆడి కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. టీ20 ఫార్మాట్ లో గిల్ స్ట్రైక్ రేట్ ఆశించిన స్థాయిలో లేదు. ఈ క్రమంలోనే సెలక్టర్లు అతడిని పక్కనపెట్టారు. టీ20 జట్టులో చోటు దక్కకపోవడంతో గిల్ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ హజారే టోర్నమెంట్‌లో పంజాబ్ తరఫున ఆడనున్నాడు.

# జపాన్ లో మన స్టార్స్ కి హార్డ్ కోర్ ఫ్యాన్స్.. ఎందుకింత క్రేజ్?



రుక్మిణి వసంత్ ఎరుపు జాతి సమిష్టిలో ఆశ్చర్యపరిచింది, శైలి లక్ష్యాలను నిర్దేశిస్తుంది



ఈ మధ్య కాలంలో టాలీవుడ్ స్టార్స్ కు జపాన్ సెకండ్ హోమ్ లా మారిపోయింది. మన హీరోలు సినిమా ప్రమోషన్ల కోసం అక్కడికి వెళ్లడమే కాదు, అక్కడి నుంచి అభిమానులు మన హీరోలను చూడటానికి ఇండియాకు రావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మొన్నటికి మొన్న రామ్ చరణ్ కోసం జపాన్ లేడీ ఫ్యాన్స్ హైదరాబాద్ వచ్చి సందడి చేసిన విషయం మనందరికీ తెలిసిందే. ఒకప్పుడు కేవలం బాలీవుడ్ సినిమాలకే పరిమితమైన ఓవర్సీస్ క్రేజ్, ఇప్పుడు టాలీవుడ్ పాన్ ఇండియా సినిమాలతో జపాన్ లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. గతంలో సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలకు జపాన్, మలేషియా వంటి దేశాల్లో భారీ డిమాండ్ ఉండేది. అయితే మలేషియాలో తమిళ జనాభా ఎక్కువ ఉండటం వల్ల అది సాధ్యపడింది. కానీ జపాన్ పరిస్థితి వేరు. అక్కడ పూర్తిగా జపనీస్ ప్రజలే ఉంటారు. భాష, సంస్కృతి వేరైనా మన తెలుగు హీరోల మేనరిజమ్స్ ను, ఎమోషన్స్ ను వారు విపరీతంగా ప్రేమించడం నిజంగా విశేషం. మన మాస్ ఎలిమెంట్స్ అక్కడి ప్రేక్షకులకు కొత్త కిక్ ఇస్తున్నాయి. ఈ క్రేజ్ వెనుక ఉన్న ప్రధాన కారణం మాత్రం దర్శకధీరుడు రాజమౌళి అనే చెప్పాలి. బాహుబలి సిరీస్ తో జపాన్ బాక్సాఫీస్ తలుపులు బద్దలు కొట్టిన జక్కన్న, అక్కడి ప్రేక్షకులకు మన సినిమా రుచి చూపించారు. రీసెంట్ గా 'బాహుబలి: ఎపిక్' పేరుతో రెండు భాగాలను కలిపి రిలీజ్ చేసినప్పుడు, ప్రమోషన్ కోసం ప్రభాస్ స్వయంగా జపాన్ వెళ్లారు. అక్కడ రెబల్ స్టార్ కు లభించిన స్వాగతం చూస్తే టాలీవుడ్ రేంజ్ ఏంటో అర్థమవుతుంది. 'ఈగ' సినిమా లేట్ గా రిలీజ్ అయినా సరే, అది కూడా అక్కడ మంచి విజయం సాధించింది.

ఇక ' ' సినిమాతో ఈ మేనియా పీక్స్ కు వెళ్లింది. ఎన్టీఆర్, రామ్ చరణ్ లకు అక్కడ ఇప్పుడు హార్డ్ కోర్ ఫ్యాన్ బేస్ ఉంది. నాటు నాటు స్టెప్పులు, వారి ఎమోషనల్ బాండింగ్ జపనీస్ ఆడియెన్స్ ను కట్టిపడేసింది. ఈ ఇంపాక్ట్ ఎంతలా ఉందంటే, ఎన్టీఆర్ నటించిన 'దేవర', 'వార్ 2' సినిమాలు కూడా అక్కడ మంచి కలెక్షన్స్ రాబట్టి, జనాలను ఎట్రాక్ట్ చేశాయి. కేవలం వీరిద్దరే కాకుండా, 'పుష్ప' సిరీస్ తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా జపాన్ లో తనదైన ముద్ర వేశారు. బన్నీ స్వాగ్ కు అక్కడి యూత్ ఫిదా అయిపోయారు.

రాజమౌళి వేసిన బాటలో ఇప్పుడు మన స్టార్స్ అందరూ నడుస్తున్నారు. ఆయన తీసిన గ్రాండ్ స్కేల్ సినిమాల వల్లే ఈరోజు మన హీరోలకు అక్కడ మార్కెట్ ఓపెన్ అయ్యింది. జపాన్ ప్రేక్షకులు కేవలం యాక్షన్ మాత్రమే కాదు, మన సినిమాల్లోని డ్రామాను కూడా ఎంజాయ్ చేస్తున్నారు. రాబోయే రోజుల్లో అక్కడ మన సినిమాల రిలీజ్ ఇంకా గ్రాండ్ గా ఉండబోతోంది.

ముఖ్యంగా రాజమౌళి మహేష్ బాబు కాంబినేషన్ లో రాబోతున్న గ్లోబల్ అడ్వెంచర్ 'వారణాసి' సినిమా కోసం జపాన్ ఫ్యాన్స్ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ రేంజ్ లో ఉండబోయే ఈ సినిమాతో జపాన్ లో టాలీవుడ్ మార్కెట్ నెక్స్ట్ లెవెల్ కు వెళ్లడం ఖాయం. మొత్తానికి మనోళ్లు లోకల్ బాక్సాఫీస్ నే కాదు, గ్లోబల్ ఆడియెన్స్ ను కూడా తమ అదుపులోకి తెచ్చుకుంటున్నారు.



భాగ్యశ్రీ బోర్స్ తాజా ఫోటోషూట్ ట్రెండీగా మారింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com